-2లో

రూ.770 కోట్లు మామిడి రైతుల అకౌంట్లో జమ చేయాలి

విశాలాంధ్ర

తిరుపతి జిల్లా

చిత్తూరు జిల్లా

సోమవారం 21, జులై 2025

8 పేజీలు

బండలు పిండి చేసి నాల్లేస్తున్నారు

బైరెడ్డిపల్లి మండలంలోని అనేక పంచాయతీలలోని కొండలు గుట్టలు బండలను పిండి చేసి టిప్పర్లలో తరలించి సొమ్ము చేసుకుంటున్నారు. ఈ వ్యాపారానికి సంబంధిత అధికారులే కొమ్ముకాస్తున్నారని తెలుస్తున్నది. సహజ వనరులుగా ఉన్నటువంటి ఇసుక మన్ను కంకర రాళ్లు అన్నిటిని సొమ్ము చేసుకుంటున్న వీరిని కట్టడి చేయడం కష్టతరంగా మారింది. కమ్మనపల్లి కోటిరేపల్లి పాతపేట తీర్థం పంచాయతీలలో ఈ తంతు ఎక్కువగా ఉన్నది. రాజకీయ బలం చేత సంబంధిత అధికారులను కూడా నోరు తెరవనీయకుండా కట్టడి చేస్తున్నట్లు తెలుస్తున్నది. నయానో భయానో ఈ ప్రాంతంలో వివిధ రకాలుగా సహజవనులను దోచేస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం ద్వారా నిర్మిస్తున్న జాతీయ రహదారుల పేరుతో కూడా ఈ ప్రాంతాలలో కొండలను చిందరవందర చేసి సొరంగాలు ఏర్పడే విధంగా బాంబులు పెట్టి పేల్చేయడం పోకలైనులతో పెకిలించడం వంటి కార్యక్రమాలు ఎక్కువగా జరుగుతున్నవి.

- విశాలాంధ్ర-బైరెడ్డిపల్లి

-2లో

హరోం హర..

విజ్ఞానగిరిపై మార్మోగిన కుమారస్వామి నామస్మరణ

భక్త జనసంద్రమైన శ్రీకాళహస్తి

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: "హరోం హర... హరోం హర" అంటూ కుమారస్వామి నామస్మరణ... పసుపు పచ్చని దుస్తులు ధరించి కావళ్లు భుజాన పెట్టుకుని విజ్ఞానగిరికి వరుసలు... నారద పుష్కరిణి వద్ద తల నీలాల సమర్పణ... ఎటు చూసినా భక్తజనమే. విజ్ఞానగిరి కుమారస్వామి నామస్మరణతో మార్మోగింది. ఆడికృత్తిక సందర్భంగా శ్రీకాళహస్తి భక్తజన సంద్రమైంది. శ్రీకాళహస్తీశ్వర ఆలయంలో ఆడి కృత్తిక వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా ఆదివారం శ్రీకాళహస్తి పట్టణంలోని విజ్ఞానగిరిపై వెలసిన కుమారస్వామి ఆలయంలో ఆడికృత్తిక వేడుకలు వైభవంగా నిర్వహించారు. శ్రీవల్లీ, దేవసేన సమేత సుబ్రహ్మణ్యం స్వామిని ప్రత్యేకంగా అలంకరించారు. ఆలయ పండితులు వివిధ రకాల పూజలు, అభిషేకాలు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఆడికృత్తికను పురస్కరించుకుని విజ్ఞానగిరిపై వెలసిన సుబ్రహ్మణ్యంస్వామిని దర్శించుకోవడానికి శ్రీకాళహస్తి, తొట్టంబేడు, ఏర్పేడు, కేవీబీపురం, రేణిగుంట, బుచ్చినాయుడుకండ్రిగ, వరదయ్యపాళెం తదితర మండలాల నుంచి భక్తులు వేలాదిగా తరలివచ్చారు. పెద్ద సంఖ్యలో భక్తులు కావళ్లు మోస్తూ విజ్ఞానగిరికి వచ్చి మొక్కులు తీర్చుకున్నారు. ఉదయం నుంచి రాత్రి వరకు విజ్ఞానగిరి భక్తులతో కిటకిటలాడింది. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని తొక్కిసలాట జరగకుండా శ్రీకాళహస్తీశ్వర ఆలయం వారు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఆర్టీసీ బస్టాండు వైపు నుంచి విజ్ఞానగిరి పైకి అనుమతించారు. స్వామి వారిని దర్శించుకున్న తరువాత వేరే మార్గం ద్వారా భక్తులను కిందకు పంపుతూ వచ్చారు. ఇలా చేయడం వలన భక్తుల మధ్య తొక్కిసలాట

-2లో

సిపిఐ నగర కార్యదర్శిగా జల్లా విశ్వనాథ్

సహాయ కార్యదర్శిగా బండి చలపతి ఏకగ్రీవంగా ఎన్నిక

విశాలాంధ్ర-తిరుపతి: తిరుపతి నగర సిపిఐ కార్యదర్శిగా జల్లా విశ్వనాథ్, సహాయ కార్యదర్శిగా బండి చలపతి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సిపిఐ తిరుపతి నగర మహాసభలు రెండు రోజులపాటు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కే.రామకృష్ణ, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పి.హరినాథ్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏ రామానాయుడు, జిల్లా కార్యదర్శి మురళి తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. 61 మందితో నూతన కౌన్సిల్ ఏర్పాటు అయింది. కౌన్సిల్ నుండి 13 మంది కార్యవర్గ సభ్యులుగా ఎన్నికయ్యారు. కార్యవర్గ సభ్యులుగా ఎన్.డి.రవి, శివ, కేవై రాజా, పద్మనాభ రెడ్డి, డాక్టర్ యండి ప్రసాద్, డాక్టర్ ఆర్.బలరాం, ఉదయ్ కుమార్, మహేంద్ర, నాగరాజు, మంజుల, రత్నమ్మ లు ఎన్నికయ్యారు. రెండు రోజులు జరిగిన మహాసభల్లో అనేక రకాల అంశాలపై సుదీర్ఘంగా చర్చించి క్రింది తీర్మానాలను అమలు చేయాలని మహాసభ తీర్మానించడమైనది తీర్మానాలు: తిరుపతి అభివృద్ధికి టీటీడీ బడ్జెట్లో పది శాతం నిధులు కేటాయించాలని, కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీల్లో పట్టణ ప్రాంతాల్లో రెండు సెంట్లు గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్లు ఇంటి స్థలాలు మంజూరు చూసి ఇంటి నిర్మాణానికి ఐదు లక్షలు మంజూరు చేయాలని, రుయా మెటర్నటీ హాస్పిటల్లో ఖాళీగా ఉన్న డాక్టర్లు నర్సులు టెక్నీషియన్ పోస్టులను భర్తీ చేసి అత్యవసర వార్డుకు ప్రత్యేకంగా కొత్త భవనం నిర్మించి రోగులకు అనుగుణంగా ఎమ్మారై స్కానింగ్, సిటీ స్కానింగ్ ఎక్రే ల్యాబ్లు, అదనముగా ఏర్పాటు చేయాలని, టీటీడీలో ఖాళీగా ఉన్న 13 వేల పోస్టులను తక్షణమే భర్తీ చేసి అందులో స్థానికులకు ప్రథమ ప్రాధాన్యత కింద ఉద్యోగ అవకాశాలు కల్పించాలని, విద్యార్థుల ప్రభుత్వ వసతి గృహాలలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని, టీటీడీ విద్యా సంస్థలలో మతాలకతీతంగా విద్యార్థులకు సీట్ల కేటాయించాలని,

స్విమ్స్ ఆస్పత్రులలో స్థానిక (తిరుపతి) పేదలకు ఉచిత వైద్య సౌకర్యం కల్పించి డయాలసిస్ యంత్రాలను అవసరమైన మేరకు పెంచాలని, ప్రైవేటు విద్యాసంస్థలలో కార్పొరేట్ వైద్యశాలలో రోగుల నుండి దోపిడీని అరికట్టాలని, ఆర్టీసీ రైల్వే శ్రీనివాసుని కలుపుతూ ఫుట్ ఓవర్ బ్రిడ్జి ఏర్పాటు చేయాలి సూచిక బోర్డులను పెట్టించాలని, అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంలో ఏర్పాటు చేయాలని, పురుగు రాష్ట్రాలు జిల్లాల నుండి దిగుమతి అవుతున్న రౌడీ గ్యాంగ్ ను అరికట్టి శాంతిభద్రతలను పరిరక్షించాలని, టీటీడీ, రుయా, సిమ్స్, మెటర్నిటీ, మున్సిపాలిటీ, యూనివర్సిటీలలో పనిచేసే కాంట్రాక్ట్ కార్మికులను పర్మినెంట్ చేయాలని, తిరుపతి నగర రూరల్ పరిధిలో అనేక సంవత్సరాలుగా ఇండ్లు నిర్మించుకొని కాపురాలు ఉంటున్న వారికి ఇంటి పట్టాలు మంజూరు చేయాలని, మురికివాడల్లో అభివృద్ధికి నిధులు కేటాయించాలని, తిరుపతి నగరంలో ఇబ్బంది కలిగిస్తున్న డ్రైనేజీ సమస్య పరిష్కారానికి ప్రత్యేక నిధులు కేటాయించి శాశ్వత పరిష్కారం ఏర్పాటు చేయాలని తదితర అనేక అంశాలపై తీర్మానాలు చేసి భవిష్యత్తు పోరాటాలకు రూపకల్పన చేశారు. ఈ సమావేశంలో జిల్లా కార్యవర్గ సభ్యులు చిన్నం పెంచలయ్య కే.రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

బండలు పిండి చేసి నొల్లెస్తున్నారు

(మొదటి పేజీ తిరువాయి) ఈ విధంగా పేల్చడం వలన భూగర్భంలోపల కిలోమీటర్ వరకు కదులుతున్నట్లు అనేకమంది తన అభిప్రాయాన్ని వ్యక్త పరుస్తున్నారు. ఇటువంటి ప్రదేశాలలో భూకంపాలు కూడా వచ్చే అవకాశం ఉన్న కారణం చేత బాంబులను పెట్టి కొండల ను పేల్చే కార్యక్రమాన్ని తగ్గించుకుంటే బాగుంటాదని కొందరు తెలియజేస్తున్నారు. అయినప్పటికీ తమ దారే తమరు అన్నట్టు ప్రైవేటు మరియు జాతీయ రహదారుల సంస్థ వారు ఎక్కడపడితే అక్కడ కొండలను పిండి చేసేస్తున్నారు. ఎవరైనా తిరగబడి అడిగినట్లయితే వారిపై దౌర్జన్యం చేసి అణచివేయడానికి కూడా వెనకాడడం లేదు. కార్పొరేట్ కంపెనీల ద్వారా జరుగుతున్నటువంటి హైవే పనుల విషయంలో బడా బడా రాజకీయ నాయకులు ఉండడం చేత ఎవరు కూడా వారికి అడ్డు మాట్లాడడానికి సాహసించడం లేదు. అయినా కూడా జరుగుతున్నటువంటి విపత్కర పరిణామాలను చూస్తూ ఊరికే ఉండలేని కొంతమంది ప్రతిఘటిస్తుంటే మమ్మల్ని ఎవరు ఏం చేసుకోలేరు ఎవరికి చేరవలసిన ముడుపులు వారికి షేర్ చేస్తున్నాము, మీ వల్ల అయితే ఏమైనా చేసుకోండి అంటూ బాధ్యతారహితమైనటువంటి సమాధానాలను బహిరంగమ్ గానే ఇస్తున్నారు. రోడ్లు వేయడానికి కేంద్ర ప్రభుత్వం వారు గుట్టలను పేల్చేసిన, ప్రైవేటు కోరీల వాళ్లు రాళ్లను పగులగొట్టి అమ్ముకున్న, నష్టం వచ్చేది పర్యావరణానికే కాబట్టి ప్రభుత్వం వారు పర్యావరణం పైన దృష్టి సారించాలని మండల ప్రజలు తెలియజేస్తున్నారు.

హరోం హర..

(మొదటి పేజీ తిరువాయి) జరగకుండా జాగ్రత్తలు తీసుకున్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ఈ ఏడాది ప్రముఖుల కోసం ప్రత్యేక క్యూలైను ఏర్పాటు చేశారు. నారద పుష్కరిణి వద్ద తలనీలాల సమర్పణఆడికృత్తిక వార్షిక బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని వేలాది మంది భక్తులు విజ్ఞానగిరికి వచ్చి మొక్కులు తీర్చుకున్నారు. వీరిలో చాలా మంది నారద పుష్కరిణి వద్ద తల నీలాలు సమర్పించారు. తల నీలాల సమర్పణ కోసం నారద పుష్కరిణి వద్ద ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. తల నీలాలు సమర్పించిన భక్తులు స్నానం చేయడానికి స్నాన ఘట్టాలు ఏర్పాటు చేశారు. మహిళా భక్తులు స్నానం చేయడానికి ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. తలనీలాలు సమర్పించే చోట అధిక సొమ్ము వసూలు చేయకుండా నిఘా ఉంచారు. ప్రత్యేక బందోబస్తు.. ట్రాఫిక్ మళ్లింపు ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీకాళహస్తిలో ఆడికృత్తిక వార్షిక బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని పోలీసులు ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేశారు. భక్తుల మధ్య తొక్కిసలాట జరగకుండా క్యూలైన్లను పర్యవేక్షించారు. దొంగ తనాలు జరగకుండా ప్రత్యేక బృందాలచే నిఘా ఏర్పాటు చేశారు. శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. ఇక భక్తుల రద్దీ అధికంగా ఉన్నందున ట్రాఫిక్ మళ్లించారు. ఏపీసీడ్స్ నుంచి ఇతర డిపోల బస్సులను బైపాస్ గుండా మళ్లించారు. శ్రీకాళహస్తి డిపో బస్సులను వెంకటగిరి బస్టాండు వరకు అనుమతించారు. ఇక సూపర్ బజారు కూడలి వైపు నుంచి వచ్చే కార్లు, ఆటోలు, ద్విచక్ర వాహనాలను నగరివీధి, ముత్యాలమ్మగుడివీధి గుండా మళ్లించారు. ఇక ఆర్టీసీ బస్టాండు వైపు నుంచి వచ్చే వాహనాలరు ఫైర్ స్టేషన్ వైపు మళ్లించారు. అటు వైపు నుంచి వచ్చే వాహనాలను వెనక్కు మళ్లించి భక్తులకు ఇబ్బందులు లేకుండా చేశారు. ఈ బందోబస్తు ఏర్పాట్లను శ్రీకాళహస్తి డీయస్పీ నరసింహామూర్తి, ఒకటవ పట్టణ సీఐ గోపి, 2వ పట్టణ సీఐ నాగార్జునరెడ్డి, బుచ్చినాయుడు కండ్రిగ సీఐ తిమ్మయ్య ఆధ్వర్యంలో పర్యవేక్షణ చేశారు. ప్రముఖుల దర్శనం ఆడికృత్తిక వార్షిక బ్రహ్మోత్సవాల సందర్భంగా విజ్ఞానగిరిపై వెలసిన కుమారస్వామిని పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు. వీరిలో ఎమ్మెల్యే బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి, ఆయన కుటుంబ సభ్యులు, ముక్కంటి ఆలయ కార్యనిర్వహణాధికారి టి.బాపిరెడ్డి, డిప్యూటీ ఈవో ఎన్ ఆర్ కృష్ణారెడ్డి, వివిధ పార్టీలకు చెందిన రాజకీయ నేతలు, పట్టణ ప్రముఖులు స్వామి వారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు.

సదాశివేశ్వరాలయ భూముల రక్షణకు నిరసన

గ్రూపు టెంపుల్ అధికారి వైఫల్యం పై మురగా రెడ్డి ఆగ్రహం

విశాలాంధ్ర-పుత్తూరు: పుత్తూరు, కార్వేటినగరం రోడ్డులో ఉన్న శ్రీ కామాక్షాంబిక సమేత శ్రీ శివేశ్వర స్వామి ఆలయానికి చెందిన భూములు అన్యాక్రాంతం అవుతున్నా, వాటిని రక్షించడంలో గ్రూపు టెంపుల్ అధికారి పూర్తిగా విఫలమయ్యారని ఆరోపిస్తూ, సమాచార హక్కుల వేదిక పుత్తూరు శాఖ ఆధ్వర్యంలో సోమవారం ఆలయం ఎదుట నిరసన ప్రదర్శన చేపట్టనుంది. ఈ మేరకు ఇప్పటికే గత నెల 24న రిజిస్టర్డ్ పోస్ట్ ద్వారా సంబంధిత అధికారులకు లేఖలు పంపించినప్పటికీ, ఎటువంటి స్పందన రాకపోవడంతో సోమవారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు ఆలయం ఎదుట ధర్నా నిర్వహించనున్నట్లు సమాచార హక్కుల వేదిక కార్యదర్శి కె. మురగారెడ్డి తెలిపారు. ఇదే విషయమై ఇప్పటికే దేవదాయ శాఖ జిల్లా అధికారులకు కూడా లేఖలు పంపినట్లు తెలిపినట్లు ఆయన చెప్పారు. ఈ సమస్యపై సంబంధిత శాఖఉన్నతారులు అధికారుల నిర్లక్ష్యంపై స్పందించాల్సిన అవసరం ఉందన్నారు. ఆలయ భూముల పరిరక్షణ కోసం సాధ్యమైన అన్ని న్యాయ మార్గాలను అనుసరించనున్నామని పేర్కొన్నారు.

రూ.770 కోట్లు మామిడి రైతుల అకౌంట్లో జమ చేయాలి '

సీఎం హామీ అమలు చేయని వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి.
మామిడి సంక్షేమ సంఘం నేతల డిమాండ్

విశాలాంధ్ర-చిత్తూరు: రాష్ట్ర ముఖ్యమంత్రి చిత్తూరు జిల్లా మామిడి రైతులకు రూ.12 కిలోకు చెల్లిస్తామని ఇచ్చిన హామీని తుంగలో తొక్కుతున్న గుజ్జు యజమానులు, రాంపుల నిర్వాహకులపై కఠిన చర్యలు తీసుకోవాలని మామిడి సంక్షేమ సంఘం చిత్తూరు జిల్లా కమిటీ సమావేశం తీర్మానించింది. ఆదివారం చిత్తూరు ఎస్టియు భవన్ లో, మామిడి సంక్షేమ సంఘం కన్వీనర్ డాక్టర్ జనార్ధన్ అధ్యక్షతన కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిటీ కన్వీనర్లు ఆనంద నాయుడు, మునీశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ఇప్పటివరకు జిల్లాలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఇచ్చినటువంటి హామీలు అమలు కాకపోవడం దారుణం అన్నారు. మామిడి రైతుకు 12 రూపాయలు చెల్లించని వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. జిల్లాలో 50 వేల మంది రైతుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం రైతుల పక్షాన నిలబడడం భావ్యంగా గుర్తించాలన్నారు. ప్రభుత్వ నిర్ణయాలను తుంగలో తొక్కే వారిపై సత్వరం చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాకు మామిడి బోర్డు ఏర్పాటు చేసి శాశ్వత పరిష్కారనకు తోడ్పాటున ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈనెల 22న చిత్తూరు జిల్లా పరిషత్ సమావేశంలో మందిరంలో మామిడి దినోత్సవం ఘనంగా నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ సమావేశానికి చిత్తూరు పూతలపట్టు శాసనసభ్యులు జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథులుగా విచ్చేస్తున్నారని పేర్కొన్నారు. సమావేశాన్ని జయప్రదం చేయవల సిందిగా కమిటీ సభ్యుల పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో కమిటీ సభ్యులు హరిబాబు చౌదరి సంజీవరెడ్డి, లవ కుమార్, ఓబుల్ రాజు, మునిరత్నం నాయుడు, చంద్రమౌళి రెడ్డి, గంగరాజు తదితరులు పాల్గొన్నారు.

మిథున్ రెడ్డి అక్రమ అరెస్టును ఖండించిన వైకాపా నేతలు

- అక్రమ అరెస్టులతో కూటమి ప్రభుత్వం ఆనందం పొందుతోంది
- పెద్దిరెడ్డి కుటుంబాన్ని రాజకీయంగా ఎదుర్కోలేక తప్పుడు కేసులు

విశాలాంధ్ర-చౌడేపల్లి: లిక్కర్ కేసు పూర్తిగా రాజకీయ కక్ష్యతో పెట్టిన కేసు మిథున్ రెడ్డి ని అరెస్ట్ చేస్తే ఆనందం పడతారో ఏమో కానీ...ఇది నిలబడే కేసు కాదు ఈ కేసు పూర్తిగా రాజకీయ కక్ష్యతో పెట్టిన కేసు కూటమి సర్కార్ పై మండిపడ్డ చౌడేపల్లి మండలాధ్యక్షుడు నాగభూషణం రెడ్డి మీడియా సమావేశంలో మాట్లాడుతూ రాజంపేట ఎంపీ పివి మిథున్ రెడ్డిని అక్రమంగా అరెస్ట్ చేయాలని చూస్తున్నారు కూటమి కుట్రలో భాగంగానే మిథున్ రెడ్డిని ఇరికించాలని చూస్తున్నారు తప్పుడు కేసులతో వైఎస్ఆర్సిపి నాయకులపై కేసులు పెట్టి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని ఎలాగైనా నీరుగాడ్చాలని చూస్తున్న కూటమి ప్రభుత్వం ఇలాంటి తప్పుడు కేసులతో ఏ ఒక్కటి కి నాయకుడు భయపడే ప్రసక్తే ఉండదు ఇది కేవలం చంద్రబాబు నాయుడు లోకేష్ రెడ్ బుక్ రాజ్యాంగం భాగంగా వైఎస్సార్ సీపీ నాయకుల పై తప్పుడు కేసులు పెట్టాలని చూస్తున్నారు.నిజానికి ప్రభుత్వం అధికారంలోకి రావడానికి ఎన్నో తప్పుడు కూటమి వాగ్దానాలు చేసి ఆ వాగ్దానాలను నిలబెట్టుకోలేక ప్రజల్లో కూటమి ప్రభుత్వంపై వ్యతిరేకత రావడంతో,తప్పుడు కేసులు పెట్టడం మొదలుపెట్టారు కూటమి ప్రభుత్వం వచ్చి 14 నెలలు గడుస్తున్న ఇంతవరకు ఏ ఒక్క సంక్షేమ కార్యక్రమం పైన దృష్టి పెట్టకుండా కేవలం తప్పుడు కేసులతో వైఎస్ఆర్సిపి నాయకులను భయ భ్రాంతులకు గురిచేసి వైఎస్ఆర్సిపి పార్టీని నీరు కార్చి పబ్బం గడుపుకోవాలి చూస్తున్నది కూటమి ప్రభుత్వం నాయకుల పై తప్పుడు కేసులు బనాయిస్తున్నారు. పెద్దిరెడ్డి కుటుంబాన్ని రాజకీయంగా ఎదురుకోలేక. చంద్రబాబునాయుడు తప్పుడు కేసులు పెట్టడం ఇదే కాకుండా జగన్మోహన్ రెడ్డి ని జనాలలో తెలియనివ్వకుండా చేయాలని కుట్రపూరిత ఆలోచనలు ఎన్నో చేస్తున్నారు వీనిటికీ జనాలు తప్పకుండా బుద్ధి చెబుతారు. ఇప్పటికే ప్రభుత్వం నాయకులు ప్రజలు తినడానికి సిగ్గు కూటమిపడుతున్నారు ఇకనైనా బుద్ధి తెచ్చుకొని తప్పుడు కేసులు పెట్టడం మానేసి. ప్రజా సంక్షేమం వైపు అడుగులు వేయాలని హెచ్చరిస్తున్నాం లేదంటే భవిష్యత్తులో ఇంతకు రెట్టింపుగా కూటమి ప్రభుత్వ మీరు చేస్తున్న తప్పులకు భవిష్యత్తులో అనుభవించక తప్పదు. జగన్మోహన్ రెడ్డి ఒకటే చెబుతున్నారు ఎవరైతే తప్పుడు కేసులు పెడుతున్నారో వారందరి పైన భవిష్యత్తులో చట్టపరంగా ఎదుర్కొని తప్పుడు కేసులు పెట్టిన వారికి శిక్ష అనుభవించక తప్పదని హెచ్చరిస్తున్నారు. అయినా కూడా లెక్కచేయకుండా తప్పుడు కేసులతోనే కాలయాపన చేస్తున్నారు. కూటమి నాయకులు అని అన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు దామోదర్ రాజు, కళ్యాణ్ భరత్, రుక్మిణమ్మ,, మిద్దింటి శంకర్ నారాయణ,రెడ్డెప్ప రెడ్డి,పలువురు వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

రెస్పిరేటరీ సింకిషియల్ వైరస్‌పై అవగాహన

విశాలాంధ్ర-తిరుపతి: భారతదేశంలోని వైద్య నిపుణులు శ్వాస సంబంధిత సింకిటియల్ వైరస్ (ఆర్ ఎస్ వి) పై అత్యవసర దృష్టిని సూచిస్తున్నారు. ఇది ఐదేళ్లలోపు పిల్లల్లో, శిశువుల్లో దిగువ శ్వాసనాళ సంబంధిత ఇన్ఫెక్షన్లకు ప్రధాన కారణంగా మారుతోంది. దీనిపై టీకాలు, ప్రజలకు అవగాహన అవసరమని ఇండియన్ అకాడమీ ఆఫ్ పీడియాట్రిక్స్ (ఐఏపి) ప్రస్తుత జాతీయ అధ్యక్షులు డాక్టర్ వసంత్ ఎం.ఖలాత్కర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్ ఎస్ వి అనేది శిశువుల ఆరోగ్యానికి పెద్ద ముప్పు. చేతులు కడుక్కోవడం వంటి పరిశుభ్రత చర్యలు అవసరమే కానీ, అవి ఒక్కటే సరిపోవు ముఖ్యంగా ఒక ఏడాది లోపు శిశువులకి. ఇటీవల డబ్ల్యూహెచ్ఓ సిఫారసు చేసిన దీర్ఘకాలిక మోనోక్లోనల్ యాంటీబాడీలు, భారత్ వాటికి అందుబాటును కల్పించిన నేపథ్యంలో, చిన్నారులను రక్షించడానికి ఎంతో అవసరమైన సాధనాలు మనకు లభిస్తున్నాయి. ఇప్పటికే పలివిజుమాబ్ అనే మందు హై-రిస్క్ శిశువులకు అందుతోంది ఇది ఆర్ ఎస్ వి సీజన్ సమయంలో నెల నెలా ఇచ్చే డోసుల ద్వారా రక్షణ కల్పిస్తుంది. ఇప్పుడు నిర్సేవిమాబ్ అనే ఒక్క డోసుతో మొత్తం సీజన్‌కు రక్షణ కల్పించే యాంటీబాడీ రాకతో, ఆర్ ఎస్ వి నివారణలో ఒక కొత్త అడుగు వేయబడ్డది. ఇది పుట్టిన తర్వాత వెంటనే, పీడియాట్రిక్ ఫాలోఅప్ సమయంలో ఇచ్చినట్లయితే, ఆర్ ఎస్ వి కారణంగా ఆసుపత్రిలో చేరే శిశువుల సంఖ్యను తగ్గించవచ్చు అన్నారు. బ్రాంకియోలైటిస్, న్యుమోనియా లాంటి తీవ్రమైన సమస్యల నుంచి కూడా రక్షణ లభిస్తుంది. ముందు జాగ్రత్త, సమయానికి అవగాహన, తల్లిదండ్రుల భాగస్వామ్యం ఎ ఇవన్నీ భారత్‌లో ఆర్ ఎస్ వి ప్రభావాన్ని తగ్గించడంలో కీలకం అన్నారు. సానోఫీ ఇంటర్నేషనల్ రీజియన్ మెడికల్ హెడ్ డాక్టర్ సీజర్ మస్కరెనాస్ మాట్లాడుతూ, "మేము చాలా కాలంగా శాస్త్రీయంగా ఆధారిత పరిష్కారాల అభివృద్ధిపై పనిచేస్తూ, డబ్ల్యూహెచ్ఓ వంటి సంస్థల మార్గదర్శకాలతో అనుసంధానంగా పనిచేస్తున్నాం. భారత్‌లో ఆర్ ఎస్ వి బాధను తగ్గించేందుకు ఆధునిక నివారణ సంరక్షణను తీసుకురావడం అత్యవసరం అన్నారు. అవగాహనను బలపరచడం, రక్షణ చర్యలకు ప్రాప్యత మెరుగుపరచడం, సమయానికి టీకాలు అందించడం ఇవన్నీ రాబోయే తరాల ఆరోగ్యాన్ని కాపాడడంలో కీలకమైన అడుగులు అన్నారు. డాక్టర్ రెడ్డీస్ మెడికల్ అఫైర్స్ హెడ్ డాక్టర్ భావేష్ కోటక్ మాట్లాడుతూ, "భారత్ ఆర్ఎస్‌వి ప్రపంచ భారంలో పెద్ద భాగాన్ని కలిగి ఉంది. అభివృద్ధి చెందిన దేశాల్లో ముందస్తుగా నివారణా చర్యలు అందుబాటులో ఉన్నప్పటికీ, భారత్‌లో త్వరిత నిర్ధారణ, రక్షణలో ఇంకా సవాళ్లు ఉన్నాయ్. ఆర్ఎస్‌వి తీవ్రతపై అవగాహన పెరగడం, ఆధునిక టీకా పరిష్కారాలు అందుబాటులోకి రావడం ఇవి సమానత్వంతో కూడిన, సమర్థవంతమైన జాతీయ ప్రతిస్పందనకు దారితీస్తాయి. 2025 ఏప్రిల్‌లో, సానోఫీ, డాక్టర్ రెడ్డీస్ కలిసి శిశువులను ఆర్ ఎస్ వి సంబంధిత సమస్యల నుంచి రక్షించేందుకు రూపొందించిన, ఒక కొత్త డోసుతో ఇవ్వగల టీకాను భారత్‌కు తీసుకురావడానికి తమ భాగస్వామ్యాన్ని విస్తరించారు. తల్లిదండ్రులు, సంరక్షకులు ఈ విషయంలో మరిన్ని వివరాల కోసం తమ పీడియాట్రిషన్, నియోనటాలజిస్ట్‌ను సంప్రదించాలన్నారు.

కర్ణాటక మద్యం పట్టివేత

విశాలాంధ్ర-బైరెడ్డిపల్లి: బైరెడ్డిపల్లి మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ పరిధిలో ఆదివారం ఒక వ్యక్తి నుండి 196 ప్యాకెట్ల స్పెండర్ ద్విచక్ర వాహనం కర్ణాటక మద్యం పట్టుకున్నట్లు సబ్ ఇన్స్పెక్టర్ పరశురాముడు తెలియజేశారు. నెల్లిపట్ల కు

చెందిన హాలీం భాష అనే వ్యక్తి కర్ణాటక నుండి మద్యం తరలిస్తుండగా మార్గమధ్యంలో అతన్ని శనిఖీలో పట్టుకోవడం జరిగిందని ఈ పట్టుకోవడంలో సహకరించిన తమ స్టేషన్ సిబ్బందికి ఎంతో చాకచక్యంగా వ్యవహరించాలని ఆయన తెలియజేశారు.

పుంగనూరు-బెంగళూరు రోడ్డుకు మరమ్మతులు చేపట్టండి

సిపిఐ పార్టీ నాయకులు డిమాండ్

విశాలాంధ్ర-పుంగనూరు: పుంగనూరు నుండి బెంగళూరు వెళ్లే రోడ్డులో సిపిఐ నాయకులు వెంకటరమణారెడ్డి రామ్మూర్తి ఆదివారం నిరసన చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పుంగునూరు నుండి బెంగళూరు వెళ్లే రోడ్డు గుంతల మాయమై రాకపోకులకు తీవ్ర ఇబ్బంది ఏర్పడుతున్నదన్నారు. దీనివలన రాకపోకలు జరిపే టూవీలర్లు ఫోర్ వీలర్‌లు ప్రమాదానికి గురవుతున్నాయన్నారు. అందుకనే ఈ రోడ్డుకు మరమ్మత్తులు చేపట్టాలని కోరుతూ ఈ దినం నిరసన కార్యక్రమం చేపట్టామన్నారు. ఇప్పటికైనా ఆర్ అండ్ బి అధికారులు రోడ్డు మరమ్మత్తు పనులు చేపట్టాలని కోరుతున్నామన్నారు లేని పక్షాన ప్రజా సంఘాలతో కలిసి భారీ ఎత్తున ఉద్యమాన్ని చేపడతామని వారు పేర్కొన్నారు.

భక్తులకు స్కౌట్స్, గైడ్స్ సేవలు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: అడికృత్తిక బ్రహ్మోత్సవాలలో భాగంగా శ్రీకాళహస్తి లోని విజ్ఞానగిరిపై వెలసిన శ్రీవల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యస్వామి వారి ఆలయానికి విశేషంగా తరలివచిన వచ్చిన భక్తులకు భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్‌కి చెందిన 100 మంది విద్యార్థులు సేవలు అందించారు. జిలా కార్యాలయ కమీషనర్ టి రమేష్ బాబు ఆధ్వర్యంలో భక్తులకు తాగునీరు అందించడం, క్యూ లైన్లు క్రమబద్ధీకరించడం వంటి సేవలు అందించారు. జిల్లా ట్రైనింగ్ కమిషనర్ సావిత్రి, జిల్లా యువజన చైర్మన్ షేక్ అజారుద్దీన్, స్కౌట్స్ మాస్టర్లు సుబ్రహ్మణ్యం, మణికంఠ, విద్యాసాగర్, మహేంద్ర, గైడ్ కెప్టెన్ సరిత, పిడి పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగులకు కూరగాయలు, గుడ్లు పంపిణీ

విశాలాంధ్ర-గూడూరు: గూడూరు జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో కుడుముల వెంకటనారాయణ దాతృత్వం లో భారత్ పెట్రోల్ బంకు నందు దివ్యాంగులకు కూరగాయలు గుడ్లు పంపిణి చేశారు. జే.వి.వి. ఉపాధ్యక్షులు చెంచునారాయణ మాట్లాడుతూ ప్రతి నెల మూడవ ఆదివారం దివ్యాంగులకు కూరగాయలు గుడ్లు పంపిణి చేయడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. కుడుముల నారాయణ మా జే.వి.వి. కి అన్ని విధాలా సహకారం ఇస్తున్నారని వారి కుటుంబానికి దేవుడు అన్నివిధాలా అండగా ఉండాలని కోరారు. వారి మనుమరాలు జులై లో పుట్టినందున ఈ నెల దాతృత్వం వహిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జే.వి.వి. ప్రతినిధులు చెంచునారాయణ, నాగరాజు, పురుషోత్తమ రావు, సుమన్ రెడ్డి, రాదయ్య, శ్రీనివాసాచారి, అరుణ్ కుమార్, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

సిబ్బంది కొరతతో ఫిర్యాదు దారుల పడిగాపులు

- ఫిర్యాదు చేయాలంటే నెలల తరబడి తిరగాల్సిందే
- పదోన్నతులు, బదిలీలు, పదవీ విరమణలతో సిబ్బంది కొరత
- ఉన్న ఒక్కగానొక్క మహిళా ఎస్సై అన్నిటికీ దిక్కు
- మౌలిక వసతులు అంతంతమాత్రమే
- ముఖ్యమంత్రి ఇలాకాలో ఇదీ పరిస్థితి

విశాలాంధ్ర-చంద్రగిరి: చంద్రగిరి పోలీస్ స్టేషన్‌లో సిబ్బంది కొరతతో ఫిర్యాదుదారులు పడిగాపులు కాస్తున్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సొంత మండలం నియోజకవర్గ కేంద్రమైన చంద్రగిరి పోలీస్ స్టేషన్‌లో సిబ్బంది కొరతతో ఫిర్యాదుదారుల సమస్యలను పరిష్కరించే నాధుడే కరువై గాలిలో దీపంలా తయారైంది. తమ కష్టాలను ఇంకెవరికి చెప్పుకోవాలంటూ ఫిర్యాదుదారులు కన్నీటి పర్యంతమవుతున్నారు. సుమారు 80 వేలు పైచిలుకు జనాభా కలిగిన మండలంలో సిబ్బంది కొరతతో.. ఉన్న సిబ్బంది అష్ట కష్టాలుకు ఓర్చి తమ విధులను నిర్వహిస్తున్న సమయంలో వారిలో కూడా కొంతమంది ప్రమోషన్, బదిలీ పై ఇతర స్టేషన్లకు వెళ్లడం మరి కొంతమంది పదవి విరమణ పొందటం, ఉన్న సిబ్బందిలో ఇద్దరు వివిధ కారణాలతో విఆర్‌కు వెళ్లటంతో పాటు చంద్రగిరి పోలీస్ స్టేషన్ కు దగ్గరగా ప్రముఖ పుణ్యక్షేత్రం ఉండటంతో ప్రోటోకాల్ కు హాజరు కారణంగా వచ్చే ఫిర్యాదు దారులకు దిక్కే లేకుండా పోయింది. సాధారణంగా సమస్యలుంటే పోలీస్ స్టేషన్‌కు వస్తారు కానీ ఆ పోలీస్ స్టేషన్‌కే సమస్యలుంటే ఏమి చేయాలనేది మిలియన్ డాలర్ల ప్రశ్న. చంద్రగిరి పోలీస్ స్టేషన్‌లో సరిపడా సిబ్బంది లేక కష్టాల కొలిమిలో కొట్టుమిట్టాడుతోంది. పోలీస్ స్టేషన్‌లో ఉండాల్సిన సిబ్బంది కన్నా తక్కువగా సిబ్బంది ఉండడంతో ఈ పరిస్థితి ఏర్పడింది. చంద్రగిరి మండల పోలీసు స్టేషన్ పరిధిలో రెండు ప్రధాన జాతీయ రహదారులు ఉండటం వలన తరచూ ప్రమాదాలు జరుగుతున్న పరిస్థితి. ప్రమాదాల బారిన పడిన వారి పోస్టుమార్టంలు, వాహనాల తరలింపు నిత్యం జరుగుతున్న ప్రక్రియ. ఇప్పటికే పోలీస్ సిబ్బంది కొరతతో శ్రీ విద్యానికేతన్ కళాశాల వద్ద ఉన్న పోలీస్ అవుట్ పోస్ట్ ఉష్ కాకి అయింది. ఫిర్యాదు ఇవ్వడానికి వచ్చే మహిళలు పరిస్థితి దయనీయంగా ఉంటుంది. రాత్రి గస్తీ శూన్యం. పోలీస్ స్టేషన్ వద్ద మహిళా సిబ్బంది లేకపోవడంతో కొన్ని సమస్యలను చెప్పుకోలేని పరిస్థితి. టాయిలెట్ వసతి సౌకర్యం లేకపోవడంతో మహిళా ఫిర్యాదుదారులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు చెప్పనలివి కాదు. పోలీస్ స్టేషన్‌లో వున్న సీఐ ఇటీవల బదిలీపై వెళ్లగా విధులు నిర్వహిస్తున్న ఇద్దరు ఎస్ఐలలో ఒకరు ఆర్‌సి పురం స్టేషన్‌కు డిప్యూటేషన్ పై వెళ్లారు. పోలీస్ స్టేషన్‌లో ఉన్న ఒక్కగానొక్క మహిళ ఎస్సై ఏదైనా ప్రమాదాలు, గొడవలు జరిగినప్పుడు ఘటన స్థలానికి వెళ్లినప్పుడు పోలీస్ స్టేషన్ వద్ద ఫిర్యాదుదారులు చెట్ల కింద ఎస్ఐ రాక కోసం బారులు తీరుతున్నారు. ఎస్సై బయట తన విధుల్లో ఉండి వచ్చేవరకు ఉదయం వచ్చిన ఫిర్యాదుదారులు సాయంత్రం వరకు వేచి చూసి తిరిగి మరుసటి రోజు రావాల్సిన పరిస్థితి ఏర్పడింది. నెలల తరబడి తిరిగినా సిబ్బంది కొరతతో ఫిర్యాదుదారుల సమస్యలకు పరిష్కారం చూపలేని పరిస్థితి. ప్రజా ప్రతినిధులు ఈ సమస్యను అధిష్టానం దృష్టికి తీసుకెళ్లి సిబ్బంది కొరతను తీర్చి ప్రజలకు ప్రభుత్వం అందుబాటులో ఉందన్న భావనను కలిగించాలి.

అసత్య ప్రచారాలు మానుకోవాలి

గూడూరు ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్

విశాలాంధ్ర-గూడూరు: నా రాజకీయ జీవితం తెలుగుదేశం పార్టీలోనే మొదలయ్యిందని, వైసీపీలో ఉన్న వారి వ్యాపారాలను ఇబ్బంది పెట్టే సంస్కృతి నాకు లేదని గూడూరు ఎమ్మెల్యే సునీల్ కుమార్ తెలిపారు. గూడూరు పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్సీ మేరీగా మురళీధర్‌పై విమర్శలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీల్ కుమార్ మాట్లాడుతూ వైసీపీ నాయకులు మహిళలను ఇబ్బంది పెడితే కేసులు పెట్టకుండా ఊరుకోవాలా అని ప్రశ్నించారు. వైసీపీ పాలనలో పోలీసులను అడ్డుపెట్టుకొని తెలుగుదేశం పార్టీ వారిపై అనేక అసత్య ఆరోపణలు చేస్తూ కేసులు పెట్టి వేధించారని పేర్కొన్నారు తన రాజకీయ జీవితం తెలుగుదేశం పార్టీలో ప్రారంభమైందని ప్రస్తుతం తెలుగుదేశం పార్టీలో కొనసాగుతున్నానని పేర్కొన్నారు. వైసిపి పాలనలో సిలికా, క్వార్ట్జ్ యదేచ్ఛగా అక్రమం జరిగిందని పేర్కొన్నారు. తాను ప్రజల్లో ఉండటాన్ని చూసి ఓర్వలేక వైసిపి నాయకులు అసత్య ఆరోపణలు చేస్తున్నారన్నారు. గూడూరు పట్టణంలో త్రాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపిస్తామని తెలిపారు. ఫ్లై ఓవర్ బ్రిడ్జి, పంబలేరు బ్రిడ్జి నిర్మాణం త్వరలోనే పూర్తి చేస్తామని తెలిపారు. గూడూరులో రౌడీయిజం ను ప్రోత్సహించే పరిస్థితి లేదని తేల్చిచెప్పారు. గూడూరును తిరుపతి లో కలిపిన పాపం వైసీపీ వాళ్లదే అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు నెలబల్లి భాస్కర్ రెడ్డి, శీలం కిరణ్ కుమార్, వెంకటేశ్వర రాజు, చిన్నా వై.ఎస్ఆర్. తదితరులు పాల్గొన్నారు.

అభయ సాయి ట్రస్ట్ ఆధ్వర్యంలో షిరిడీ దర్శన యాత్ర

విశాలాంధ్ర-రేణిగుంట: చిత్తూరులో స్థాపించిన అభయ సాయి ట్రస్ట్ ఎన్నో సేవా కార్యక్రమాలు చేయడమే కాక ప్రతి సంవత్సరం సాయిబాబా దర్శన భాగ్యం కల్పిస్తూ సేవ చేయడమే అని అభయ ట్రస్ట్ చైర్మన్ రామ్మూర్తి రెడ్డి అన్నారు. 2004వ సంవత్సరంలో ట్రస్ట్ ను స్థాపించి 100 మందితో షిరిడీ దర్శన యాత్ర ప్రారంభించి నేడు 500 మంది భక్తులతో ఆదివారం నాడు రేణిగుంట నుండి షిరిడీ కి బయలు దేరి దర్శన భాగ్యం కల్పిస్తుండడం చాలా ఆనందంగా ఉందని తెలిపారు. షిరిడి యాత్రతో పాటు కట్టమంచిలోని శ్రీ అభయ సాయిబాబా ఆలయంలో ప్రతి గురువారం అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తామని ట్రస్ట్ నిర్వాహకులు లోకేష్ రెడ్డి చెప్పారు.

నేడు ప్రజా సమస్యల పరిష్కార వేదిక

జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్

విశాలాంధ-చిత్తూరు: జిల్లా కలెక్టరేట్ లో సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొంటారని తెలిపారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ అర్జీల స్వీకరణ కార్యక్రమాన్ని జిల్లా కేంద్రంతో పాటు మండల, డివిజనల్ స్థాయిలో కూడా నిర్వహిస్తామని కలెక్టర్ అన్నారు.

భక్తులు కావళ్ళు చెల్లింపు

విశాలాంధ్ర-కార్వేటినగరం: కార్వేటి నగరం లోనే స్కంద పుష్కరిణి సమీపంలో కుమారగిరి కొండపై వెలసి ఉన్న శ్రీ వల్లి దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్యస్వామి ఆలయంలో అభిషేకాలు పూజలు ఘనంగ నిర్వహించారు. ఆదివారం తీర్చక సందర్భంగా భక్తులు కావళ్లు ఎత్తి మొక్కుబళ్ళు తీర్చుకున్నారు. వివిధ గ్రామాల నుండి స్వామివారికి కావళ్ళు ఎత్తి మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. స్వామివారికి అరోహరం హరో హర అంటూ మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా కొందరు భక్తులు ఆలయం చుట్టూ మూడు ప్రదక్షిణలు చేశారు. అయితే కార్వేటి నగరంలో ఆడికృతిక ఆగస్టు నెల 16వ తేదీన నిర్వహించనున్నట్లు ఎండోమెంట్ ఈవో కృష్ణ నాయక్ తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ మాజీ అధ్యక్షులు మేళం రవి యాదవ్ భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

సుపరిపాలనలో తొలి అడుగు

పుత్తూరు 7వ వార్డులో ఇంటింటికీ టీడీపీ ప్రచారం

విశాలాంధ్ర-పుత్తూరు: ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్ ఆదేశాల మేరకు, పుత్తూరు పట్టణం 7వ వార్డులోని 53వ మరియు 54వ బూత్ పరిధిలో "సుపరిపాలనలో తొలి అడుగు" కార్యక్రమాన్ని ఆదివారం తెలుగుదేశం పార్టీ భారీగా నిర్వహించింది. టీడీపీ నాయకులు ఇంటింటికీ వెళ్లి, గత ఏడాది కాలంలో పార్టీ ద్వారా జరిగిన అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజలకు అందించిన సంక్షేమ పథకాల వివరాలను వివరిస్తూ, మై టిడిపి యాప్‌లో ఇంటింటి సమాచారం నమోదు చేశారు. ఈ సందర్భంగా పట్టణ టీడీపీ అధ్యక్షుడు గాలి జీవరత్నం నాయుడు, ప్రధాన కార్యదర్శి ఎన్ఎన్ ధనపాల్, మార్కెట్ యార్డ్ కమిటీ చైర్మన్ డిఎస్ గణేష్, ఆది మందడి, ఎంవి అన్బులగన్, బూత్ కన్వీనర్ ఎం పి సోము, ఎకె సారధి, తెలుగు మహిళా ప్రధాన కార్యదర్శి మోహన, టిజి రాజేంద్ర, బాబు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎంపీ మిథున్ రెడ్డి అక్రమ అరెస్ట్‌ను ఖండిస్తున్నాం

చిత్తూరు ఉమ్మడి జిల్లా క్రియా శీలక కార్యదర్శి టి.రాకేష్ కిరణ్

విశాలాంధ్ర-పుత్తూరు: వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డిపై జరిగిన అరెస్ట్‌ను తీవ్రంగా ఖండిస్తూ, ఇది పూర్తిగా రాజకీయం ప్రేరేపితమని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఈ అరెస్ట్ వెనుక నిగూఢ కుట్ర దాగి ఉందని, ప్రస్తుత కూటమి ప్రభుత్వం ప్రతిపక్ష నేతలపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతోందని సత్యవేడు నియోజకవర్గం చిత్తూరు ఉమ్మడి జిల్లా క్రియా శీలక కార్యదర్శి టి రాకేష్ కిరణ్ మండిపడ్డారు. ఆదివారం సత్యవేడు నియోజకవర్గం చిత్తూరు ఉమ్మడి జిల్లా క్రియా శీలక కార్యదర్శి టి రాకేష్ కిరణ్ ఆయన మాట్లాడుతూ ఎంపీ మిథున్ రెడ్డి అరెస్టు ఏ ఆధారాలతోనూ జరగలేదు. కేవలం ఒకరి వాంగ్మూలం ఆధారంగా దేశ ప్రజల గొంతుకై పార్లమెంట్‌లో ప్రశ్నలు వేస్తున్న నాయకుడిని అరెస్టు చేయడం అత్యంత గర్హనీయమైన చర్య. ఇది కేవలం ఓ రాజకీయ కుట్ర మాత్రమే. మిథున్ రెడ్డి అరెస్ట్ ద్వారా ప్రజా ప్రతినిధుల గళాన్ని నెమ్మదిగా నిష్ప్రభం చేయాలనే కుట్ర కనిపిస్తోంది అని వ్యాఖ్యానించారు. తమ అధినేత వైఎస్ జగన్‌మోహన్ రెడ్డికి అత్యంత సమీపంగా ఉన్న నేతలను లక్ష్యంగా చేసుకుని ఒకదానికొకటి కలిపిన కుట్రల మాలిక కొనసాగుతున్నదని, చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి అరెస్ట్ తర్వాత ఇప్పుడు మిథున్ రెడ్డి అరెస్టు కూడా అదే కుట్ర రాజకీయం యొక్క భాగం, అని స్పష్టం చేశారు. మిథున్ రెడ్డి అరెస్ట్ ఘటనపై రాష్ట్ర వ్యాప్తంగా వైఎస్ఆర్‌సీపీ శ్రేణులు, విద్యార్థి విభాగం కార్యకర్తలు గట్టిగా స్పందించాలని ప్రజలు ఈ కుట్రలను గమనిస్తున్నారని, త్వరలోనే ప్రజాస్వామ్య విధానంలో ఈ ప్రభుత్వానికి సముచిత బుద్ధి చెప్పనున్నారని హెచ్చరించారు.

వైయస్సార్సీపి రాష్ట్ర కార్యదర్శిగా కృష్ణమూర్తి



విశాలాంధ్ర-బైరెడ్డిపల్లి: బైరెడ్డిపల్లి మండల వైఎస్సార్సీపీ నాయకులు మొగసాల కృష్ణమూర్తి రెండవ సారి కూడా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నికవ్వడం జరిగినది. ఈ సందర్భంగా పలువురు జిల్లా నాయకులు ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మగసాల కృష్ణమూర్తి మాట్లాడుతూ ఈ పదవి తనకు రెండవసారి రావడం ఆనందాన్ని కలిగిస్తున్నదని, తమపై నమ్మకం ఉంచి ఈ పదవిని ఇచ్చినటువంటి జగన్మోహన్ రెడ్డికి మరియు మాజీ మంత్రి పుంగనూరు ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి మిథున్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా పలువురు మండల నాయకులు కార్యకర్తలు ఆయనకు ఘనంగా సన్మానం ఏర్పాటు చేయడం జరిగినది.

సమస్యల పరిష్కారానికి ఐక్యంగా పోరాడుదాం

- ఏ.ఐ.టి.యు.సి జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు చంద్రశేఖర్ రెడ్డి, రాధాకృష్ణ
- 27న ఏఐటీయుసి నియోజకవర్గ ప్లీనరీ సమావేశం

విశాలాంధ్ర-గూడూరు: ఏఐటియుసి గూడూరు నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల సమావేశం గూడూరు ఏఐటీయూసీ కార్యాలయంలో నారాయణ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ఏఐటియుసి జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎన్.చంద్రశేఖర్ రెడ్డి, రాధాకృష్ణ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా గూడూరు నియోజకవర్గంలో కార్మికులు ఎదుర్కొంటున్న పలు సమస్యలపై చర్చ జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రధానంగా మునిసిపల్ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు గత ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు కావడం లేదని అందుకోసం ఆగస్టు 7 నుండి ఏఐటియుసి అనుబంధ మునిసిపల్ కార్మిక సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పోరాట కార్యక్రమాలకు శ్రీకారం చుట్టాలని పేర్కొన్నారు. గూడూరు మున్సిపల్ కార్మికుల పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఆశ, అంగన్వాడి మధ్యాహ్న భోజనం స్కీం కార్మికులు ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు స్కీమ్ కార్మికులందరికీ వర్తించే విధంగా ప్రభుత్వం అమలుచేయాలన్నారు. అందరికీ కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలి అని డిమాండ్ చేశారు. సమ్మెలో పెద్ద ఎత్తున పాల్గొన్న స్కీం కార్మికుల ను చూసి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బుద్ధి తెచ్చుకోవాలని తెలిపారు. కార్మికుల సమస్యల పరిష్కారం కొరకు ఏఐటియూసీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పోరాట కార్యక్రమాలకు శ్రీకారం చుట్టాలని తెలిపారు. అసంఘటితరంగా కార్మికులకు సంక్షేమ చట్టం తీసుకురావడం కోసం ఏఐటియుసి ఆధ్వర్యంలో త్వరలో పెద్ద ఎత్తున పోరాటాలకు శ్రీకారం చుట్టాలని తెలిపారు. వీధి వర్తక వ్యాపారులు, ఆటో ట్యాక్సీ కార్మికులు, హమాలీ కార్మికులు, సివిల్ సప్లై కార్మికులు అందరిని సమీకరించి సంఘాలు పెట్టి చైతన్య పరచాలని తెలిపారు. ఈనెల 27వ తేదీన గూడూరు పట్టణంలో ఏఐటియుసి నియోజకవర్గ ప్లీనరీ సమావేశం నిర్వహించి నిర్మాణ ఏర్పాట్లు చేసుకుని పోరాట కార్యక్రమాలకు రూపకల్పన చేయాలని సమావేశం తీర్మానించిందన్నారు. సమావేశంలో ప్రధానంగా విస్తరణ నిర్మాణంపై చర్చించడం జరిగింది. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై కార్మిక వర్గంలో పెద్ద ఎత్తున చర్చ జరిపి చైతన్యపరిచి పోరాటాలలోకి తీసుకురావాలని అందుకు అన్ని కార్మిక సంఘాల జనరల్ బాడీ సమావేశాలు జరపాలని, నాయకత్వ శిక్షణా తరగతులు నిర్వహించాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ప్రభాకర్, సీపీఐ నియోజక వర్గ కార్యదర్శి శశి కుమార్, ఏఐటియుసి జిల్లా ఉపాధ్యక్షులు ఉదయ్ కుమార్, ఆశా యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి చాముండేశ్వరి, ఏ.ఐ.టి.యు.సి నియోజకవర్గ కార్యదర్శి నారాయణ, ఆంధ్ర ప్రదేశ్ రైతు సంఘం జిల్లా నాయకులు సి.వి.ఆర్ కుమార్, ప్రసన్న, పెంచలమ్మ, జరీనా, యాకుబ్, రాఘవులు గోపి తదితరులు పాల్గొన్నారు.

తిరుపతి ప్రెస్ క్లబ్ మరమ్మతులకు సహాయసహకారాలు

తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి

విశాలాంధ్ర-తిరుపతి: తిరుపతి ప్రెస్ క్లబ్ కమిటీ ప్రెస్ క్లబ్ భవన రేనోవేషన్ చేపట్టింది. ప్రెస్ క్లబ్ కమిటీ ఆహ్వానం మేరకు శుక్రవారం తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి ప్రెస్ క్లబ్ విచ్చేసి పనులను పరిశీలిం చారు. ప్రెస్ క్లబ్ అధ్యక్షులు మురళి, సెక్రెటరీ బాలచంద్రలు ప్రెస్ క్లబ్ లో జరుగుతున్న పనులను వివరించారు. ప్రెస్ క్లబ్ లో దయాస్ (స్టేజి) నిర్మాణానికి సహాయ సహకారాలు అందిస్తామని ఈ సందర్భంగా తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి హామీ ఇచ్చారు. మీడియా మిత్రులకు ఎప్పుడు ఏ అవసరం వచ్చినా తాను వ్యక్తిగతంగా సహాయ సహకారాలు అందించడానికి ముందుంటానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు సీనియర్ జర్నలిస్టులు, ప్రెస్ క్లబ్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికను సద్వినియోగం చేసుకోండి

విశాలాంధ్ర-తిరుపతి: ప్రతి సోమవారం నగరపాలక సంస్థ కార్యాలయంలో నిర్వహించే డయల్ యువర్ కమిషనర్, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య ఐఏఎస్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయంలో జూలై 21 వ తేది సోమవారం ఉదయం 10 గంటల నుండి 2 గంటల వరకు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం, 10.30 నుండి 11.30 గంటల వరకు డయల్ యువర్ కమిషనర్ కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. ఫోన్ ద్వారా ఫిర్యాదులు చేసేవారు 0877-2227208 కి కాల్ చేసి మాట్లాడవచ్చని, ఈ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాల్సిందిగా తిరుపతి ప్రజలకు కమిషనర్ ఎన్.మౌర్య ఐఏఎస్ తెలియజేశారు. గమనిక: అర్జీదారులు వినతిపత్రంతో పాటు ఆధార్ కార్డు జతపరిచి, పనిచేయు ఫోన్ నంబర్లను పొందుపరచాలని కమిషనర్ తెలిపారు.

రాష్ట్రంలో విద్యా సమస్యలను పట్టించుకోని ప్రభుత్వం

విశాలాంధ్ర-తిరుపతి రూరల్: రాష్ట్రంలో పరిపాలన, విద్య సంబంధమైన సమస్యలను గాడిలో పెట్టి రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను డబుల్ ఇంజన్ అభివృద్ధి సాధిస్తానని గొప్పలు చెప్పిన రాష్ట్ర ప్రభుత్వం వ్యక్తిగత అరెస్టులతో పరిపాలనలో విచక్షణ లోపించిందని వైయస్సార్ విద్యార్థి విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మురళీధర్ విమర్శించారు. ఈ సందర్భంగా వైయస్సార్ విద్యార్థి విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పోతు మురళీధర్ మాట్లాడుతూ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి అక్రమ అరెస్టును ఖండిస్తున్నామన్నారు. కనీసం జిల్లా స్థాయిలో నాయకత్వాన్ని బలపర్చుకోవడం చేతగాని నారా లోకేష్ బాబు గతంలో మూడో సారి చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయిన సందర్భంగా పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి పైన అనాలోచితంగా ఎయిర్పోర్టు సంఘటనలో కేసు నమోదు చేయించి జైలు పాలు చేయడం జరిగిందని గుర్తు చేశారు. అదే తరహాలో ప్రస్తుతం మద్యం కేసు బూచి అడ్డుపెట్టుకొని జిల్లాలో తెలుగుదేశం పార్టీని బలోపేతం చేసుకోవడానికి అవసరమైన శక్తి లేక జిల్లాలో అత్యంత ప్రజాదరణ ఉన్నటువంటి పెద్దిరెడ్డి మిథున్ రెడ్డిని రాజకీయంగా ఎదుర్కొనే శక్తి లేక అక్రమ నిర్బంధం చేసి మరోసారి తప్పు చేశాడని అన్నారు. 2014లో అన్యాయంగా మిథున్ రెడ్డిని అక్రమంగా కేసు పెట్టి జైల్లో పెట్టించిన తర్వాత 2019లో వైఎస్ఆర్సిపి అధికారంలోకి వచ్చిన తర్వాత అదే లోకేష్ బాబుని ఎలాంటి పరిస్థితిలో కూడా జైలు పాలు చేసేటువంటి ఆలోచన పెద్దిరెడ్డి కుటుంబం చేయలేదని చెప్పారు. కానీ నారా లోకేష్ బాబు మరో మారు పెద్దిరెడ్డి మిథున్ రెడ్డిని అక్రమంగా మద్యం కేసులో అరెస్టు చేయించి తన కుట్రపూరిత రాజకీయ దురుద్దేశాన్ని ప్రజలకు అర్థమయ్యేలాగా తెలిపారని వివరించారు. ఈ సంఘటనను రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు, పార్టీ కార్యకర్తలు మరచిపోలేరని, భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని రాష్ట్రంలో ప్రజలకు సుపరిపాలన అందించాలి తప్ప కేవలం



వైఎస్ఆర్సిపి నాయకులను ప్రత్యర్థులుగా చేస్తూ కక్షగట్టి మరీ జైలుకు పంపిస్తుండడం దారుణంగా ఉందని ఆరోపించారు. రాష్ట్రంలో కేసులు న్యాయబద్ధంగా విచారణ జరగాలంటే కేంద్ర సంస్థల ఆధ్వర్యంలో జరిగితేనే నిష్పక్షపాతంగా విచారణ జరుగుతుందని అన్నారు. దీనికి తగిన మూల్యం నారా లోకేష్ బాబు భవిష్యత్తులో చెల్లించుకోక తప్పదంటే తప్పదని హెచ్చరించారు. దీని ప్రతిఫలం నారా లోకేష్ బాబు ముందు ఏడు తరాలు తర్వాత ఏడు తరాలు గుర్తుంచుకునేలాగా ఉంటదన్న విషయం పత్రికా ముఖంగా తెలియజేస్తున్నా మన్నారు. రాష్ట్రంలో ఉన్నత విద్యారంగంలో ఆగస్టు నెల వస్తున్న ఇంటర్, డిగ్రీ, పీజీ, పాలిటెక్నిక్, ఇంజనీరింగ్ వంటి కళాశాలలో అడ్మిషన్లు ఇప్పటివరకు పూర్తి చేయలేదని, లా సెట్, ఐసెట్, ఎడ్ సెట్ వంటి ప్రొఫెషనల్ కోర్సుల్లో కూడా అడ్మిషన్లు ఇవ్వకపోవడం రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. రాష్ట్రంలో ఉన్నత విద్యా మండలి అన్ని రకాల ఉమ్మడి ప్రవేశ పరీక్ష లను నిర్వహిస్తూ, తర్జనభర్జన పడుతూ మానవ వనరుల కొరతతో ఏ ఒక్క ఉమ్మడి ప్రవేశ పరీక్షను కూడా సకాలంలో అడ్మిషన్లు ఇవ్వలేక రాష్ట్రంలోని నిరుపేద, బడుగు, బలహీన వర్గాల విద్యార్థుల జీవితాలతో ఆటలాడుకుంటున్నారని తీవ్రంగా విమర్శించారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం వ్యక్తిగత కక్షలు మాని విద్యా వ్యవస్థ పై నిబద్ధతతో పనిచేసి సుపరిపాలన అందించాలని సూచించారు.

శ్రీ బాల దండాయుదపాణి స్వామిని దర్శించుకున్న తుడా చైర్మన్ దివాకర్ రెడ్డి

విశాలాంధ్ర-తిరుపతి రూరల్ :తిరుపతి రూరల్ మండలం తనపల్లి పద్మగిరి కొండపై వెలసిన శ్రీ బాల దండాయుద పాణి స్వామిని కృత్తిక పర్వ దినాన్ని పురస్కరించుకొని ఆదివారం తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి దర్శించుకున్నారు.ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు,స్థానిక నాయకులు, ఆలయ అర్చకులు తుడా చైర్మన్ కు ఆలయం వద్ద పూర్ణకుంభంతో స్వాగతం పలికి స్వామి వారి దర్శన ఏర్పాట్లను చేశారు.తుడా చైర్మన్ స్వామి వారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు.అనంతరం ఆలయ ఆవరణలో ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక నాయకులు కలిసి తుడా చైర్మన్‌కి స్వామి చిత్రపటాన్ని బహుకరించగా,అర్చకులు వేద ఆశీర్వచనం అందజేశారు.కృత్తిక రోజున శ్రీ సుబ్రహ్మణ్య స్వామిని దర్శించుకోవడం సంతోషంగా ఉందని తుడా చైర్మన్ దివాకర్ రెడ్డి అన్నారు.ఆలయ అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు అందజేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు,స్థానిక నాయకులు జే.విజయసింహా రెడ్డి, సందీప్ రెడ్డి, బాలచంద్రారెడ్డి, సుబ్రహ్మణ్యం,నాగార్జున తనపల్లి, కుంట్రపాకం గ్రామల నాయకులు పాల్గొన్నారు.

వైసీపీనేత దొరస్వామి కుటుంబీకులకు చెవిరెడ్డి మోహిత్ రెడ్డి పరామర్శ

విశాలాంధ్ర -తిరుపతి రూరల్ :తిరుపతి రూరల్ మండలం చెర్లోపల్లి గ్రామ పంచాయతీ వైఎస్ఆర్‌సీపీ అధ్యక్షుడు దొరస్వామి తండ్రి గోపాల్‌శెట్టి ఈనెల 17వ తేదీన మృతి చెందాడు. ఆ విషయం తెలుసుకున్న చంద్రగిరి నియోజకవర్గ వైఎస్ ఆర్‌సీపీ ఇన్‌చార్జి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి ఆయన ఇంటికి చేరుకుని గోపాల్‌శెట్టి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. అనంతరం దొరస్వామి అతని భార్య స్థానిక ఎంపీటీసీ హరిత, సోదరుడు శంకర్‌లను పరామర్శించారు. ఆ కుటుంబానికి తాము అండగా ఉంటామని, ధైర్యంగా ఉండాలని ఓదార్చారు. పరామర్శించిన వారిలో వైఎస్ఆర్‌సీపీ సీనియర్ నేత విప్పర్ల వాసుదేవ నాయుడు, ఎంపీపీ మూలం చంద్రమోహన్‌రెడ్డి, వైస్ ఎంపీపీ విడుదల మాదవరెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు కొత్తపాటి మునీశ్వర రెడ్డి, చంద్రగిరి నియోజకవర్గం బీసీ సెల్ అధ్యక్షులు యాళ్ల చెంచు మోహన్ యాదవ్, గొల్లపల్లి సర్పంచ్ రవిరెడ్డి, మండల పార్టీ కార్యదర్శి పందిటి గోపి, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు మహేంద్రలు వున్నారు.

దుర్గసముద్రం జడ్పీ హైస్కూల్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

విశాలాంధ్ర -తిరుపతి రూరల్ : తిరుపతి రూరల్ మండలం దుర్గసముద్రం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 1983-84 పదవ తరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమావేశం ఆదివారం తిరుపతిలోని ఓ హెూటల్‌లో జరిగింది.ఈ సందర్భంగా అప్పటి ప్రధానోపాధ్యాయుడు మునిరెడ్డి, సైన్స్ ఉపాధ్యాయులు మల్లికార్జునరెడ్డి, పీఈటీ రామ్మూర్తిని శాలువాలతో ఘనంగా సన్మానించారు.పూర్వ విద్యార్థుల్లో కొందరు ఉపాధ్యాయులు, నాయకులు, వ్యాపారవేత్తలుగా ఎదగడం పట్ల మునిరెడ్డి ఆనందం వ్యక్తం చేశారు.పలు గ్రామాల పెద్దల సహకారంతో పాఠశాలకు భవనం నిర్మించిన విషయాన్ని గుర్తు చేశారు.

ఎంపీ మిథున్ రెడ్డి అరెస్టు అప్రజాస్వామ్యం

విశాలాంధ్ర-సత్యవేడు: ఆంధ్రప్రదేశ్లో లిక్కర్ స్కామ్ కేసుకు సంబంధించి వైఎస్సార్సీపీ పార్లమెంటరీ పార్టీ నాయకుడు పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి అరెస్టు అప్రజాస్వామ్యమని సత్యవేడు వైఎస్ఆర్సిపి కన్వీనర్ సుశీల్ కుమార్ రెడ్డి,సురుటుపల్లి ఆలయ మాజీ చైర్మన్ బాలాజీ రెడ్డి స్పష్టం చేశారు.లిక్కర్ స్కామ్ కేసులో సిట్ బృందం శనివారం మిథున్ రెడ్డిని అదుపులోకి తీసుకొని అరెస్టు చేసిన నేపథ్యంలో వైసిపి నాయకులు ప్రతిస్పందించారు. ప్రజాసమస్యలపై గళమెత్తున్న ఆపద్బాంధవుడు మిథున్ రెడ్డిని రాజకీయంగా ఎదుర్కో లేక టిడిపి కూటమి ప్రభుత్వం అక్రమ కేసులు బనాయించినట్లు వారు ఆరోపించారు.ప్రజా కోర్టులో ప్రజలే ఈ చర్యకు గుణపాఠం చెప్పడం ఖాయమన్నారు.పైగా మిథున్ రెడ్డి అరెస్టు అప్రజాస్వామ్య మన్నారు.

ఉన్నతవిద్యకు ఆర్థిక తోడ్పాటు

విశాలాంధ్ర-చిల్లకూరు: తిరుపతి జిల్లా, గూడూరు నియోజకవర్గం, చిల్లకూరు మండల పరిదిలోని చేడిమాల గ్రామానికి చెందిన బండి వరలక్ష్మి ఇటీవల వెల్లడైన పదవతరగతి ఫలితాలలో 600 మార్కులకు గాను, 550 మార్కులు సాధించిన విషయం తెలిసిందే. వరలక్ష్మి ఉన్నత విద్యకు, ఆమె కుటుంబ ఆర్థిక పరిస్థితులు అనువుగా లేకపోవడంతో ఇబ్బందులు ఎదురయ్యాయి. రాజనేని రామానాయుడు ఛారిటబుల్ ట్రస్టు వ్యవస్థాపకులు మరియు నిర్వాహకులు రాజనేని శ్రీనివాసులు నాయుడు కు విషయం తెలియడంతో తమ తండ్రి పిచ్చయ్య నాయుడు చేతులమీదుగా ఆదివారం 50 వేల రూపాయల నగదును కళాశాల ఫీజుల నిమిత్తం అందచేయడం జరిగింది. ట్రస్టు కార్యదర్శి రామానాయుడు, చంద్రశేఖర్ నాయుడు, దాసినేని శ్రీనివాసులునాయుడు తదితరులు ఉన్నారు.

క్షుద్ర పూజలు నిర్వహిస్తున్నారంటూ ఆలయం కూల్చివేత
రోడ్డుపై బైఠాయించిన కొండూరు గ్రామస్తులు

విశాలాంధ్ర-తడ : మండల పరిధిలోని కొండూరు గ్రామంలో జాతీయ రహదారి పక్కన శ్రీ జగత్ చాముండేశ్వరి ఆలయాన్ని నిర్మించి ఆలయంలో క్షుద్ర పూజలు నిర్వహిస్తున్నారంటూ కొండూరు గ్రామస్తులు ఆదివారం ఆలయాన్ని కూల్చివేసి జాతీయ రహదారిపై ధర్నా చేపట్టారు.గ్రామ ప్రజల వివరాల మేరకు గత కొన్ని నెలల క్రితం కొండూరు గ్రామ సమీపంలో జాతీయ రహదారి పక్కన ప్రభుత్వ భూమిలో ఓ దొంగ బాబా చాముండేశ్వరి ఆలయం నిర్మించి ఆలయంలో క్షుద్ర పూజలు నిర్వహిస్తున్నట్లు గుర్తించి గ్రామస్తులంతా ఏకమై ఆలయాన్ని మూయించామని కానీ మరలా ఆలయంలో దొంగ బాబా క్షుద్ర పూజలు చేయడం తో గ్రామస్తులంతా ఏకమై ఆలయాన్ని నేలమట్టం చేశామని, ఆలయంలోపల క్షుద్ర పూజలు చేయడం వల్ల పక్కనున్న పంట పొలాల్లోకి, గ్రామ దేవత ఆలయానికి వెళ్లాలంటే కూడా భయపడవలసిన పరిస్థితి ఏర్పడుతొందని గ్రామంలో రోజుకొకరు మరణిస్తున్నారని వీటన్నిటికీ కారణం ఈ ఆలయం లో వింత పూజలు చేయడంవల్ల జరుగుతోందని గ్రామస్తులు పేర్కొన్నారు. జాతీయ రహదారిపై కొండూరు గ్రామస్తులు ధర్నా చేపడుతున్నారన్న సమాచారం రావడంతో తడ ఎస్ఐ కొండప్ప నాయుడు సంఘటన స్థలానికి చేరుకుని గ్రామస్తులకు సర్ది చెప్పి ధర్నాను విరమింప చేసారు.

రామలింగేశ్వరస్వామి,నాగాలమ్మ దేవాలయాల్లో చోరీ

విశాలాంధ్ర -సత్యవేడు:సత్యవేడు మండలం మధనంబేడు గ్రామంలో ప్రసిద్ధిగాంచిన శ్రీరామలింగేశ్వరస్వామి, నాగలమ్మ ఆలయంలో శనివారం రాత్రి చోరీచోటు చేసుకుంది.ఇందుకు సంబంధించి రూ.1.50 లక్షల సొత్తును దొంగలు అపహరించుకుని వెళ్లారు.గుర్తు తెలియని దుండగులు తొలత గుడి బయట ఉన్న హుండీ పగలగొట్టి అందులో దాదాపు రూ.5000 నగదును దోచుకున్నారు. అనంతరం ఆలయ గేటు బీగాలు పగలగొట్టి లోనికి ప్రవేశించి బీరువాను కూడా తెరచి అందులో దాచి ఉంచిన మూడు అడుగుల వెండి దీపాలు, హారతి తట్ట తస్కరించారు.దీపపు స్తంభాలు, హారతి తట్ట ఒక కిలో 250 గ్రాములు ఉంటుందని నిర్వాహకులు పేర్కొన్నారు. అంతకు మునుపు ఆలయ ప్రాంగణంలో ప్రవేశించిన తర్వాత దుండగులు మూడు సీసీ కెమెరాలు కూడా ధ్వంసం చేశారు.తదనంతరం నాగలమ్మ దేవాలయానికి చేరుకుని హుండీ పగలగొట్టి అందులోనే నగదు దోచుకున్నారు.అక్కడే అమ్మవారి మెడలోని బంగారు బొట్టును తీసుకొని వెళ్లిపోయారు. అయితే ఆలయంలో దీపం పెట్టడానికి ఆదివారం ఉదయం పూజారి శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయానికి చేరుకోగానే హుండీ పగలగొట్టి ఉండటం, గేట్లు తెరచి ఉండడం చూసి సమాచారమే గ్రామ పెద్దలకు అందించారు.అనంతరం ఆలయంలో చోరీ జరిగినట్టు నిర్ధారించుకొని సమాచారాన్ని స్థానిక పోలీసులకు అందించారు.ఇటీవల దొంగల బెడద అధికమైనట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి.ఈ నేపథ్యంలో మధనంబేడు గ్రామంలో పొలాల వద్ద సాయి గంగ కాలవలో ప్రవహిస్తున్న నీటిని పంపింగ్ కోసం రైతులు పలువురు విద్యుత్ మోటార్లను బిగించడం తెలిసిందే.కానీ దుండగులు కొందరు గుట్టు చప్పుడు కాకుండా రాత్రి వేళల్లో విద్యుత్ మోటార్లను, పైపులను, విద్యుత్ వైర్లను తొలగించి అపహరించుకొని వెళ్ళిపోతున్నారు. ఇప్పటికైనా దీనిపై స్థానిక పోలీస్ అధికారులు స్పందించి చోరీలు చోటు చేసుకోకుండా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

రోడ్డు ప్రమాదంలో రైల్వే గైడ్ మృతి

విశాలాంధ్ర -తిరుపతి రూరల్ : తిరుపతి రూరల్ మండలం సి.మల్లవరం వద్ద ఆదివారం ఉదయం జరిగిన విషాదకర రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తి ప్రాణాలు కోల్పోయారు. చంద్రగిరి మండలం నరసింగాపురం గ్రామానికి చెందిన రాజశేఖర్ అనే వ్యక్తి ద్విచక్ర వాహనంపై తిరుపతి వైపు ప్రయాణిస్తుండగా ఎదురుగా వస్తున్న ఆర్టీసీ బస్సు అతని వాహనాన్ని ఢీకొట్టింది.ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన రాజశేఖర్, ఆసుపత్రికి తరలించేలోగే ఘటనా స్థలంలోనే మృతి చెందారు. మృతుడు రైల్వే శాఖలో గైడ్‌గా విధులు నిర్వహిస్తున్నారని స్థానికులు తెలిపారు.సమాచారం అందుకున్న ఎంఆర్‌పల్లి పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. బస్సు డ్రైవర్ నిర్లక్ష్యమే ప్రమాదానికి కారణమై ఉండవచ్చని అనుమానిస్తున్నారు. సంఘటనా ప్రాంతంలో విషాదచాయలు అలుముకున్నాయి.

6వ టీచర్స్ క్రికెట్ లీగ్ సన్నాహక సమావేశం

విశాలాంధ్ర-గూడూరు : ప్రగతి సేవా సంస్థ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరము క్రమం తప్పకుండా నిర్వహిస్తున్న టీచర్స్ క్రికెట్ లీగ్ టోర్నమెంట్-2025సన్నాహక సమావేశము కుమ్మరి వీధిలోని ప్రగతి సేవా సంస్థ ఆఫీస్‌లో నిర్వహించారు. ఈ సమావేశం ప్రగతి సేవా సంస్థ, అధ్యక్షులు కడివేటి చంద్రశేఖర్, పలు జట్ల ప్రతినిధుల ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సమావేశంలో టోర్నమెంట్ నిర్వహణకు సంబంధించినటువంటి పలు అంశాలను చర్చించి, నిర్ణయాలను తెలుపడమైనది.టోర్నమెంట్ నిర్వహణ తేదీలు31-08-2025 నుండి 02-09-2025 రోజులువరకు జరుగుతుందన్నారు.పాల్గొను జట్లు ఈ నెల ఆదివారం లోపు తమ ఎంట్రీలనుతెలియ చేయాలన్నారు. టోర్నమెంటును విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో టోర్నమెంట్ నిర్వాహక కార్యదర్శి పిడి కరీముల్లా, మురళి సింగ్, బాబర్, రఫీ, బాలాజీ రాజు,చెంచుకృష్ణ, గౌతమ్ పాల్గొన్నారు.

వ్యాపార రంగంలో ఉన్నతికి చక్కటి వేదిక బీఎస్ఐ

విశాలాంధ్ర -తిరుపతి రూరల్ :వివిధ వ్యాపార రంగాలు, పారిశ్రామిక రంగాలలోని వారు ఉన్నతంగా ఎదిగేందుకు బిజినెస్ నెట్వర్క్ ఇంటర్నేషనల్(బీ ఎన్ ఐ) చక్కటి వేదికగా దోహదపడుతుందని ముఖ్యఅతిథిగా విచ్చేసిన తుడా చైర్మన్ డాలర్ దివాకర్రెడ్డి తెలిపారు. బీఎన్ఐ ఎగ్జిక్యూటీవ్ డైరెక్టర్ సంతోష్ ఆధ్వర్యంలో ఆదివారం తిరుపతిలోని ఓ ప్రవేటు ఫంక్షన్ హాల్లో బిఎన్ఐ కాన్వేవ్-2.0 పేరుతో అతి పెద్ద వ్యాపార, పారిశ్రామిక వేత్తల సమ్మేళనం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆయన హాజరై జ్యోతిప్రజ్వలన చేసి ప్రారంభించారు. వెయ్యికిపైగా బిజినెస్ సంస్థలను ఒక చోట చేర్చి బిజినెస్ ఐడియాలజీలను ఇతర కంపెనీలతో పంచుకునే విధంగా బీ ఎన్ ఐ కృషి చేయడం అభినందనీయమన్నారు. బిఎన్ఐ ఈడీ సంతోష్ మాట్లాడుతూ వ్యాపారవేత్తలు, పారిశ్రామిక వేత్తలు తమ వ్యాపారాలను అభివృద్ధి పథంలో పయనింపజేసేందుకు దేశ వ్యాప్తంగా బీ ఎన్ ఐ నిరంతరం కృషి చేస్తోందన్నారు. వ్యాపారవేత్తలకు అభివృద్ధి పథంలో నడిచేందుకు పరిస్పర పరిస్పర సంబంధాలు కల్పిస్తూ వారి అభ్యున్నతికి దోహదపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి దేశ వ్యాప్తంగా అన్ని రాష్ట్రాల నుంచి విచ్చేసిన బీఎస్ఐ సభ్యులు, పారిశ్రామి వేత్తలు స్వపరిచయాలతో పసర్పరం వ్యాపార అభివృద్ధిలో తీసుకోవాల్సిన అంశాలపై చర్చించుకుని పరస్పర సహకారం అందుకున్నారు. ఈ వ్యాపార వేత్తల సమ్మేళనంలో ఏర్పాటు చేసిన వివిధ వ్యాపార రంగ స్టాల్స్ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో బీఎస్ఐ తిరుపతి రీజియన్ చైర్మన్ మణి సందీప్, కో చైర్మన్ టెంకాలయ దుర్గాప్రసాద్, కన్వీనర్ యుగంధర్, స్పాన్సర్ కో ఆర్డినేటర్ వంశీకృష్ణారెడ్డి, సాయికిరణ్, స్వాతి బి ఎన్ ఐ తిరుపతి సభ్యులు పాల్గొన్నారు.

విజేతలకు బహుమతులు పంపిణీ

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి పట్టణం ప్రభుత్వ పురుషుల డిగ్రీ కళాశాల ఆవరణలో రెండు రోజుల పాటు నిర్వహించిన వాలీబాల్ టోర్నమెంటు విజేతలకు ఆదివారం స్థానిక శాసనసభ్యులు బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి తల్లి బొజ్జల బృందమ్మ కప్ తో పాటు నగదు బహుమతులు పంపిణీ చేశారు. ఈ టోర్నమెంటు బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి సహకారంతో నిర్వహించారు. విజేతగా నిలిచిన కొనేపల్లి జట్టుకు రూ.20వేలు. రన్నరప్ గా నిలిచిన స్పోర్ట్ క్లబ్ జట్టుకు రూ.15వేలు.. ఇక మూడు, నాలుగు స్థానాల్లో నిలిచిన జట్లకు రూ.5వేలు వంతున బహుమతి అందజేశారు. కార్యక్రమంలో టీడీపీ నేతలు, క్రీడాకారులు పాల్గొన్నారు.

జిల్లా విద్యా శిక్షణ సంస్థలో విద్యార్థుల సర్టిఫికెట్ పరిశీలన

విశాలాంధ్ర - కార్వేటినగరం : కార్వేటినగరం లో ఉన్న జిల్లా విద్యా శిక్షణ సంస్థ డైట్ లో ఆదివారం8 మంది సర్టిఫికెట్లు పరిశీలించినట్లు డైట్ ప్రిన్సిపాల్, మరియు జిల్లా విద్యాశాఖ అధికారి వరలక్ష్మి తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 91 గవర్నమెంట్ కళాశాల, 103 మంది ప్రైవేట్ కళాశాలకు హాజరు కావాల్సి ఉంది ఇందులో భాగంగా ఆదివారం 8 మంది విద్యార్థినీ విద్యార్థులకు సర్టిఫికెట్ పరిశీలించారు, దీనిలో కార్వేటినగరం డైట్ 2 అదేవిధంగా ప్రైవేట్ కళాశాలకు6 సర్టిఫికెట్ పరిశీలించి అలాట్మెంట్ అందజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ దామోదర్ రావు, అధ్యాపకులు నాగరాజు నాయక్ దశరధుడు మునికృష్ణ సూపరెంటెంట్ కృ పావతి, శ్రీనివాసులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

భక్తులతో పోటెత్తిన బోయకొండ

భక్తుల సౌకర్యాలు దగ్గరుండి పరివేక్షించిన ఈ.ఓ

విశాలాంధ్ర-చౌడేపల్లి: ప్రముఖ పుణ్య క్షేత్రం, భక్తుల కోర్కెలు తీర్చే కల్పవల్లి బోయకొండ గంగమ్మ దేవస్థానం భక్తులతో కిటకిటలాడింది. ఇటు ఆంధ్రప్రదేశ్ అటు కర్ణాటక, తమిళనాడు లనుండి భక్తులు అధికంగా వచ్చారు. భక్తులు ఉదయం నుండి క్యూలైన్లలో అమ్మవారి మొక్కులు తీర్చుకోవడానికి బారులు తీరారు.ప్రధాన అర్చకులు అమ్మవారిని ప్రత్యేకంగా . భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా ఆలయ కార్యనిర్వాహణాధికారి మరియు ఉపకమీషనర్ ఏకాంబరం ఏర్పాట్లను పరిశీలించారు.చలువ పందిళ్ళు ఏర్పాటు చేశారు. అనంతరం ఉచిత ప్రసాదాల వద్ద తోపులాటలు లేకుండా అందరూ క్యూలైన్లో వెళ్ళి ప్రసాదాలు తీసుకొనే విధముగా సిబ్బందిని ఆదేశించారు. అమ్మవారి బలిపీఠము వద్ద జంతుబలులను, అక్కడ గల సౌకర్యాలను, అలాగే తలల వేలం పాటవద్ద గల భక్తులతో చర్చించి,వేలం పాట సవ్యంగా జరుగుతున్నదా లేదా అనేవిషయాలపై,సిబ్బంది భక్తులతో మాట్లాడుతున్న తీరుపై భక్తులను అడిగి తెలుసుకున్నారు,కళ్యాణ కట్ట వద్ద భక్తులకు తలనీలాలు సమర్పించే భక్తులు టికెట్టు ద్వారానే తలనీలాలు సమర్పించాలనీ, ఎవరికీ అధనంగా పైకము చెల్లించవద్దని భక్తులకు తెలియజేశారు,కళ్యాణ కట్ట లో ఎవరైనాసిబ్బంది చేతివాటం ప్రదర్శించినట్లు కార్యాలయం దృష్టికి వస్తే ఖచ్చితమైన చర్యలు ఉంటాయని కళ్యాణ కట్ట సిబ్బందిని హెచ్చరించడం జరిగింది. అంతే కాకుండా అనునిత్యం సమాచార కేంద్రం నుండి ఆలయ ప్రాంగణం లో జేబుదొంగలున్నారని, తమ విలువైన వస్తువులు జాగ్రత్తగా చూసుకోవాలని భక్తులకు హెచ్చరికలు చేశారు. ఎవరికైనా ఏదైనా అసౌకర్యం కలిగినా,ఎవరైనా పిల్లలు తప్పిపోయినా పరిపాలనా కార్యాలయం ఎదురుగా గల సమాచార కేంద్రం లో సంప్రదించాలని సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆయన వెంట సుధాకర్ రెడ్డి,మణి, హరి, మునిరాజ తదితరులు ఉన్నారు.

ఎంపీ మిథున్ రెడ్డి అక్రమ అరెస్ట్‌ను ఖండిస్తున్నాం

వైఎస్ఆర్ విద్యార్థి విభాగం రాష్ట్ర నాయకులు ఓబుల్ రెడ్డి ఆగ్రహం

విశాలాంధ్ర-తిరుపతి రూరల్: వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డిపై జరిగిన అరెస్టును తీవ్రంగా ఖండిస్తూ,ఇది పూర్తిగా రాజకీయం ప్రేరేపితమని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.ఈ అరెస్ట్ వెనుక నిగూఢ కుట్ర దాగి ఉందని, ప్రస్తుత కూటమి ప్రభుత్వం ప్రతిపక్ష నేతలపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతోందని వైఎస్ఆర్ విద్యార్థి విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఓబుల్ రెడ్డి మండిపడ్డారు.ఆదివారం తిరుపతిలో ఓబుల్ రెడ్డి మాట్లాడుతూ ఎంపీ మిథున్ రెడ్డి అరెస్టు ఏ ఆధారాలతోనూ జరగలేదు. కేవలం ఒకరి వాంగ్మూలం ఆధారంగా దేశ ప్రజల గొంతుకై పార్లమెంట్‌లో ప్రశ్నలు వేస్తున్న నాయకుడిని అరెస్టు చేయడం అత్యంత గర్హనీయమైన చర్య.ఇది కేవలం ఓ రాజకీయ కుట్ర మాత్రమే.మిథున్ రెడ్డి అరెస్ట్ ద్వారా ప్రజా ప్రతినిధుల గళాన్ని నెమ్మదిగా నిష్శబ్దం చేయాలనే కుట్ర కనిపిస్తోంది అని వ్యాఖ్యానించారు.ఇక రాష్ట్రంలో చట్టం, న్యాయం కన్నా కక్షసాధింపు, అరాచక పాలనకే ప్రాధాన్యత ఇస్తున్న ఈ కూటమి ప్రభుత్వం, అభివృద్ధిపై కాకుండా 'రెడ్ బుక్ పాలన'పైనే దృష్టి కేంద్రీకరించిందని,అదే మిథున్ రెడ్డి అరెస్ట్ ఉదాహరణగా నిలుస్తుందన్నారు. తమ అధినేత వైఎస్ జగన్‌మోహన్ రెడ్డికి అత్యంత సమీపంగా ఉన్న నేతలను లక్ష్యంగా చేసుకుని ఒకదానికొకటి కలిపిన కుట్రల మాలిక కొనసాగుతున్నదని, చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి అరెస్ట్ తర్వాత ఇప్పుడు మిథున్ రెడ్డి అరెస్టు కూడా అదే కుట్ర రాజకీయం యొక్క భాగం, అని స్పష్టం చేశారు.మిథున్ రెడ్డి అరెస్ట్ ఘటనపై రాష్ట్ర వ్యాప్తంగా వైఎస్ఆర్‌సీపీ శ్రేణులు, విద్యార్థి విభాగం కార్యకర్తలు గట్టిగా స్పందించాలని, ప్రజలు ఈ కుట్రలను గమనిస్తున్నారని, త్వరలోనే ప్రజాస్వామ్య విధానంలో ఈ ప్రభుత్వానికి సముచిత బుద్ధి చెప్పనున్నారని హెచ్చరించారు.

మిథున్ రెడ్డి అరెస్ట్‌ను ఖండించిన నాయకులు

విశాలాంధ్ర- పుత్తూరు: నారాయణ వనం నారాయణవనంలో వైస్సార్సీపీ ఉమ్మడి చిత్తూరు జిల్లా క్రియాశీలక కార్యదర్శి టి రాకేష్ కిరణ్ ఆదివారం తన కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు. ప్రజల కోసం కష్టపడి పనిచేస్తున్న, ప్రజాభిమానాన్ని సంపాదించుకున్న నాయకుడిపై అసత్య ప్రచారాలు చేయడం, అక్రమ కేసులు పెట్టి అర్ధరాత్రి అరెస్టు చేయడం చాలా బాధాకరమైన విషయమని అన్నారు రాజకీయ కక్ష సాధింపు చర్యగా అభివర్ణిస్తూ, ప్రజాస్వామ్య వ్యవస్థపై జరుగుతున్న దాడిగా ఉందని విపక్ష నేతలను అణచివేసే ప్రయత్నంగా, పాలకపక్షం నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తోందని రాకేష్ కిరణ్ పేర్కొన్నారు నియమాలను, చట్టాలను పక్కన పెట్టి ఇలా నేతలపై కుట్రలు పన్నడం, అరెస్టులు చేయడం చాలా బాధాకరమని ఇది పూర్తిగా రాజకీయ దురుద్దేశంపూరిత చర్యగా ఉందని,జగనన్నకి సన్నిహితంగా ఉన్న వాళ్ళపైన అక్రమ కేసులు పెట్టి జగనన్నన్ని ఒక్కడినే చెయ్యాలని సీఎం చంద్రబాబు, లోకేష్ పన్నాగం పన్ని అక్రమంగా అరెస్ట్ చేయడం తగదని అన్నారు.సాక్షాలు లేవు డబ్బులు ట్రాన్సక్షన్ జరగలేదు మిథునన్న ఎక్కడా ఎవరితో మాట్లాడినట్టు ఫోన్ కాల్స్ డేట్ లేదు కానీ అక్రమంగా కేసు పెట్టి తప్పుడు అరెస్ట్ లు చేయడం కూటమి ప్రభుత్వం మానుకోవాలని రానున్న ఎన్నికల్లో ప్రజలు తీర్పు ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమం లో అశోక్,మంజు, గోవింద స్వామి, రాజ్ గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

మిథున్ రెడ్డి అరెస్టుతో ఊపిరి పీల్చుకున్న పుంగనూరు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: రాజంపేట ఎంపీ మిథున్‌రెడ్డి అరెస్టుతో పుంగనూరు నియోజకవర్గం ఊపిరిపీల్చుకుందని పలువురు టీడీపీ నాయకులు అన్నారు. ఆదివారం వారు విలేకరుల సమావేశం నిర్వహించారు. వారు మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వంలో రెండవ స్థానంలో ఉండి జగన్‌రెడ్డి అరాచకాలకు ప్రధాన వ్యూహ కర్తగా వ్యవహరిస్తూ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఖజానాకు భారీగా గండి కొట్టిన వేల కోట్ల రూపాయల మద్యం కుంభకోణంలో ఎంపి మిథున్ రెడ్డి ప్రధాన పాత్రధారి అన్నారు. వైసిపి అధికార పగ్గాలు చేపట్టిన వెంటనే అప్పటి వరకు ఉన్న మద్యం పాలసీని రద్దు చేసి, నూతన పాలసీని తీర్చిదిద్ది, దానిని పకడ్బందీగా అమలు చేయడం ద్వారా వేల కోట్ల రూపాయల ప్రజా ధనాన్ని దోచుకుని, దానిని గత ఎన్నికలలో విచ్చలవిడిగా ఖర్చు చేయడం వరకు రాజంపేట ఎంపీ మిథున్ రెడ్డి పాత్ర అత్యంత కీలకపాత్ర అని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి డా.జి.దశర ధాచారి, గాలి చలపతి నాయుడు, వన్నియకుల క్షత్రియ సంక్షేమం మరియు అభివద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ మిన్నల్ రవి, బిసి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా.యం.ఉమేష్ రావు, క్లస్టర్ ఇన్‌ఛార్జి పేట బాలాజీ రెడ్డి, శ్రీకాళహస్తి నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి మునిరాజా యాదవ్, తిరుపతి పార్లమెంటు నాయకులు వజ్రం కిషోర్, కోట చంద్రశేఖర్, బీమాల భాస్కర్ ముదిరాజ్, మణి, రియాజ్ తదితరులు పాల్గొన్నారు.

స్మార్ట్ మీటర్లను వ్యతిరేకించండి

విశాలాంధ్ర-తిరుపతి: ఆదానీ కంపెనీ ప్రయోజనాల కోసమే స్మార్ట మీటర్లను బిగిస్తు న్నారని, ప్రజలపై భారాలు మోపే స్మార్ట్ మీటర్లను వ్యతిరేకించాలని నేడు వేమన విజ్ఞాన కేంద్రంలో జరిగిన జిల్లా విస్తృత స్థాయి సమావేశంలో సిపిఎం కేంద్ర కమిటీ సభ్యురాలు డి.రమాదేవి, సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మూలం రమేష్ పిలుపు నిచ్చారు. గత ఎన్నికల సమయంలో లోకేష్ స్మార్ట్ మీటర్లును పగలగొట్టండని పిలుపు ఇచ్చిన విషయాన్ని గుర్తు చేశారు.ఇప్పుడు స్మార్ట్ మీటర్లు పై అధికారం లోకి వచ్చిన తర్వాత నోరుమెె దపకపోవడం అన్యాయమన్నారు. స్మార్ట్ మీటర్లకు వ్యతిరేకంగా,విద్యుత్ ఛార్జీల భారాలకు వ్యతిరేకంగా ఈనెల 16 తేదీ నుండి ఆగస్టు 4 తేదీ వరకూ రాష్ట్ర వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలకు పిలుపు ఇచ్చినట్లు పేర్కొన్నారు.ఇప్పటికే ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి వ్యతికిస్తున్నారని అన్నారు.రాష్ట్రంలో మున్సిపల్ ఇంజినీరింగ్ కార్మికులు చేస్తున్న సమ్మెకు సీ పీ ఏం మద్దతు ఇస్తున్నట్లు తెలిపారు.ప్రభుత్వం వెంటనే స్పందించి సమ్మె డిమాండ్ల పరిష్కరించాలని డిమాండ్ చేశారు. టిటిడిని నిత్యం వివాదాలకు కేంద్రంగా మారుస్తున్నారని, కేంద్రంలోని బిజెపి నాయకులు, మంత్రులు, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సైతం ఇందుకు మినహాయింపు లేకుండా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. తిరుపతిని కేంద్రం చేసుకుని మత ఉద్రిక్తతలు పెంచటమే బిజెపి లక్ష్యం అని, ఈ చర్యల పట్ల ప్రజలు, భక్తులు అప్రమత్తంగా ఉండాలని కోరారు. సీపీఎం జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు మాట్లాడుతూ పేద ప్రజలకు విద్యను దూరం చేయడానికే స్కూళ్ల విలీనం వంటి చర్యలకు ప్రభుత్వం పాల్పడుతుందని విమర్శించారు.జిల్లా అభివృద్ధికి టిటిడి నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు.రేషన్ షాపుల్లో ప్రతినెల 1 తేదీ నుండి 15 తేదివరకు సరుకులు పంపిణీ చేస్తామని చెప్పిన ఎక్కడ అమలు కాలేదన్నారు.జిల్లాలో గుర్తించిన సమస్యలపై నిరంతరం ఆందోళన కార్యక్రమాలు చేపడతామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కందారపు మురళి, టి.సుబ్రహ్మణ్యం, అంగేరి పుల్లయ్య, జిల్లా కమిటీ సభ్యులు పి. సాయి లక్ష్మి, ఆర్ లక్ష్మి,ఎస్. జయ చంద్ర, కే వేణుగోపాల్, శివకుమార్, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

మార్కెట్ కమిటీ చైర్మన్ సన్మానించిన నేతలు

విశాలాంధ్ర-చిత్తూరు: గంగాధర నెల్లూరు నియోజకవర్గం పెనుమూరు మార్కెట్ కమిటీ చైర్మన్ కృష్ణమ నాయుడు పలువురు టిడిపి నేతలు సన్మానించారు. ఈ సందర్భంగా ఆదివారం చిత్తూరులో ఆయన నివాసంలో టిడిపి జిల్లా యాదవ సాధికార సమితి అధ్యక్షుడు శ్రీధర్ యాదవ్, మాజీ సింగల్ విండో ఉపాధ్యక్షుడు బాబు నాయుడు, మండల బీసీ సెల్ అధ్యక్షుడు జ్యోతి యాదవ్, లక్ష్మీపతి నాయుడు, లచ్చిరెడ్డి,బొకే ఇచ్చి శాలువతో వీరు కృష్ణమ నాయుడుని సన్మానించారు.

డాక్టర్ వింఎం శాంతి రెడ్డికి పలువురు జన్మదిన శుభాకాంక్షలు

విశాలాంధ్ర-చిత్తూరు: గంగాధర నెల్లూరు నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ వీఎం థామస్ సతీమణి డాక్టర్ వీఎం శాంతి రెడ్డి పుట్టినరోజు సందర్భంగా నియోజకవర్గంలోని పలువురు నాయకులు కార్యకర్తలు ఆమెకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా చెన్నైలోని ఆమె స్వగృహంలో కుటుంబ సభ్యుల మధ్య కేక్ కట్‌చేసి పుట్టినరోజు వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా పలుచోట్ల సేవా కార్యక్రమాలు నిర్వహించారు.

సుబ్రహ్మణ్య స్వామి ఆలయంలో విశేష పూజలు

విశాలాంధ్ర-చిత్తూరు: ఆడినెల కృత్తిక నక్షత్రము సందర్భంగా మండలంలోని యట్టేరి గ్రామంలో వెలసిన శ్రీ వల్లి దేవసేన సమేత శివ షణ్ముఖ సుబ్రహ్మణ్య స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు ఆనంద అయ్యంగార్ ఆధ్వర్యంలో విశేష సుగంధ ద్రవ్యాలతో ప్రత్యేక అభిషేకాలు నిర్వహించి విశేష పుష్పాలు ఆభరణాలతో అలంకారం చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండలంలోని చుట్టు పక్కల గ్రామస్తులు భక్తిశ్రద్ధలతో కావిడి చెల్లింపులు జరిపారు. విచ్చేసిన భక్తాదులందరికి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

ప్రజల దాహార్తి తీర్చేందుకే నూతన బోరు నిర్మాణం: సర్పంచ్

విశాలాంధ్ర - రామకుప్పం : మండల పరిధిలోని బైపరెడ్డపల్లి గ్రామ పంచాయతీ లో గత కొంత కాలంగా ప్రజలు త్రాగునీటి ఎద్దడి తో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సర్పంచ్ ఆనందప్ప సమస్యను జెడ్పీ చైర్మన్ శ్రీనివాసులు దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారానికి కృషి చేయాలని కోరడం జరిగిందని వెంటనే స్పందించిన జెడ్పీ చైర్మన్ నూతన బోరు ఏర్పాటుకు అవసరమైన నిధులను జెడ్పీ నిధుల ద్వారా విడుదల చేసి తమ పంచాయతీలో నూతన బోరు ఏర్పాటు చేయాలని ఆదేశించడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ ఆనందప్ప మాట్లాడుతూ తమ పంచాయతీ ప్రజల దాహార్తిని తీర్చాలని కోరిన వెంటనే త్రాగునీటి సమస్యను పరిష్కరించి నూతన బోరు నిర్మాణానికి అవసరమైన నిధులను జెడ్పీ నిధులతో నూతన బోరు ఏర్పాటు చేసి ప్రజలకు నూతనంగా బోరు వేయించి అవసరమైన మోటారు స్టార్టరు పైపులు తదితరాలను సమకూర్చడంతో గ్రామస్తులు జెడ్పీ చైర్మన్ కు కృతజ్ఞతలు తెలియజేశారు అనంతరం దుశ్శాలువ కప్పి ఘనంగా సత్కరించారు కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మరియు సిబ్బంది గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజానేతల అరెస్టులు కాదు - ప్రజాహక్కుల హరించడమే

ఎంపి మిథున్ రెడ్డి అరెస్ట్‌కు మాజీ మంత్రి ఆర్ కే రోజా నిరసన

విశాలాంధ్ర- పుత్తూరు : ప్రజానేతల అరెస్టులు కాదు, ప్రజాహక్కులను హరించడమే అని మాజీ మంత్రి ఆర్ కే రోజా అన్నారు. ఆదివారం పుత్తూరు పట్టణంలో వున్నా వైఎస్ ఆర్ విగ్రహం వద్ద ఎం పి మిథున్ రెడ్డి అరెస్ట్ కు ఆమె ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వైసీపీ నాయకులు, కార్యకర్తలు వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. పుత్తూరు పట్టణంలో ఉన్న వైఎస్సార్ విగ్రహం వద్ద మాజీ మంత్రి ఆర్.కే. రోజా, ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి కలిసి దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డికి పూలమాలలు సమర్పించి ఘన నివాళులు అర్పించారు. అనంతరం ఎంపీ మిథున్ రెడ్డిని అక్రమంగా అరెస్ట్ చేసిన అంశాన్ని ఖండిస్తూ వారు అక్కడే నిరసన చేపట్టారు. అలాగే కూటమి ప్రభుత్వానికి వ్యతిరేకంగా, ప్రజాస్వామ్య విలువలను తుంగలో తొక్కుతున్న విధానాలను తప్పుబడుతూ నగరి నియోజకవర్గ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు కూడా పెద్ద ఎత్తున ఈనిరసనలో పాల్గొన్నారు. ప్రజానేతల అరెస్టులు కాదు, ప్రజాహక్కుల హరించడమే అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.

గుర్తు తెలియని వాహనం ఢీకొని యువకుడు మృతి

విశాలాంధ్ర - రామకుప్పం : రోడ్డు ప్రమాదంలో గుర్తుతెలియని వాహనం ఢీ కొన్న ఘటనలో మండల కేంద్రానికి చెందిన రాజారెడ్డి 37 మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది మృతుని కుటుంబ సభ్యులు మరియు పోలీసుల కథనం మేరకు రామకుప్పం మండల కేంద్రానికి చెందిన రాజారెడ్డి గతకొంత కాలంగా శాంతిపురం తహసీల్దార్ కార్యాలయం ఎదురుగా నెట్ సెంటర్ తో పాటు ఫోటో గ్రాఫర్ గా దుకాణం ఏర్పాటు చేసుకుని నడుపుతుండేవాడని ఈ నేపథ్యంలో శనివారం రాత్రి పని ముగించుకుని తన స్వగ్రామమైన రామకుప్పం కు ద్విచక్ర వాహనంపై తిరిగి వస్తుండగా మార్గ మధ్యంలో ని గుండుశెట్టి పల్లి గ్రామ సమీపంలో గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో అక్కడిక్కడే మృతి చెందాడని వారు తెలిపారు పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని కుప్పం వంద పడకల ఆసుపత్రికి తరలించి సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు కాగా మృతునికి భార్య ఇద్దరు కుమారులు ఉన్నారని కుటుంబ సభ్యులు తెలిపారు

హరో హర నామ స్మరణతో మారుమోగిన

సుబ్రమణ్య స్వామి ఆలయం

విశాలాంధ్ర-పాకాల : పాకాల మండలం ఊట్లవారిపల్లి సమీపంలో ఆనందగిరి పై వెలసియున్న శ్రీవల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయంలో ఆడికృతిక సందర్భంగా ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు.హరోం హర..శరణు..శరణు షణ్ముగ.. కార్తికేయ,చెంగల్వరాయ,వడివేలా..మురుగా..అప్పనే..హరోం..హర.. నామస్మరణతో శ్రీవల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయంలో నామ స్మరణతో మారుమోరోగింది. ఆడికృతిక సందర్భంగా పసుపు దుస్తులు ధరించి కాలినడకన కావడి మోసే భక్తులు ఆలయ సమీపంలో తలనీలాలు సమర్పించి మొ క్కులు తీర్చుకున్నారు. కుమారస్వామిని దర్శించుకోవడానికి సుదీర్ఘ ప్రాంతాల నుండి భక్తులు కావడి మోస్తూ ఆనందగిరికి తరలి వచ్చారు.దిన దినాభివృద్ధి చెందుతూ రాష్ట్రంలోనే ప్రసిద్ధ పుణ్యక్షేత్రంగా విరజిల్లుతున్నది. .ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకుడు కృష్ణమూర్తి ఆడికృతిక ప్రత్యేకత,స్వామి వారి విశిష్టత గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో యువరాణి, ఉత్సవ కమిటీ చైర్మన్ , సభ్యులు భక్తులు పాల్గొన్నారు.

ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన

విశాలాంధ్ర- పాకాల : పాకాల మండలం లోని మొగరాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు ఆదివారం ప్రగతి గ్రామీణ అభివృద్ధి ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో శ్రీ వెంకటేశ్వర అరవింద్ కంటి ఆసుపత్రి ,తిరుపతి మరియు డి బి సి ఎస్ వారి సహకారంతో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. వైద్యాధికారులు నీలిమ, ప్రత్యూష మరియు వారి ప్రత్యేక వైద్య బృందంతో ఉదయం 8.00 గంటల నుండి మధ్యాహ్నం 2.00 గంటల వరకు ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఉచిత కంటి వైద్య శిబిరానికి పరిసర ప్రాంతాల నుండి 250 మంది రోగులు హాజరు కాగా వారిలో దగ్గరి చూపు ,దూరపు చూపు మరియు కంటిశుక్లం మొదలగు కంటి సమస్యలకు ప్రాథమికంగా కంటి పరీక్షలు నిర్వహించి కంటి అద్దాలు అవసరమైన వారికి కంటి అద్దాలు సరఫరాజేశారు. తదుపరి కంటిశుక్లం శస్త్రచికిత్సకు అర్హులైన 55 మంది రోగులను ఎంపిక చేసి వారికి ఉచిత ప్రయాణ, భోజన సౌకర్యాలతో తిరుపతికి తీసుకువెళ్లి శ్రీ వెంకటేశ్వర అరవింద్ కంటి ఆసుపత్రిలో శస్త్ర చికిత్స చేయించిన అనంతరం రోగులకు ఉచితంగా మందులు అందజేసి వారి స్వగ్రామాలకు తిరిగి తీసుకెళ్లనున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ అధ్యక్షులు నాగరాజు నాయుడు, ఉపాధ్యక్షులు చక్రవర్తి నాయుడు ,కార్యదర్శి జయచంద్ర ,సహాయ కార్యదర్శి మునిస్వామి నాయుడు, కోశాధికారి శివమణి, క్యాంపు ఇంచార్జి జీవన్ రావు ,క్యాంపు వాలంటీర్ శ్రీకాంత్ రెడ్డి, ఉపాధ్యాయులు వనపర్తి వెంకట సిద్ధులు మరియు విద్యార్థి వలంటీర్లు పాల్గొన్నారు.

ఘనంగా షేక్ బషీర్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర -శ్రీకాళహస్తి: పట్టణంలో ఆదివారం టీడీపీ నాయకులు, మాజీ కౌన్సిలర్ షేక్ బషీర్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఆయన మిత్రులు శ్రేయోభిలాషులు పార్టీ నాయకులు కేక్‌కట్ చేసి నాయకులు, కార్యకర్తలకు పంచారు. పలువురు మాట్లాడుతూ షేక్ బషీర్ ఇలాంటి జన్మదిన వేడుకలనుమరెన్నో జరుపుకోవాలని ఆకాక్షించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ యువనాయకుడు, మాజీ కౌన్సిలర్ నాగమల్లి దుర్గాప్రసాద్, బాలాజీ రెడ్డి, వినయ్ కుమార్, ప్రవీణ్, ఖాదర్, సాయి నాయుడు,తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా కోదండరామస్వామి పవిత్రోత్సవాలు

విశాలాంధ్ర-తిరుపతి: శ్రీ కోదండరామస్వామి వారి ఆలయంలో ఆదివారం పవిత్రోత్సవాలు శాస్త్రోక్తంగా ప్రారంభమయ్యాయి. ఏడాది పొడవునా ఆలయం లో జరిగే అర్చనలు, ఉత్సవాల్లో తెలియక కొన్ని దోషాలు జరుగుతుంటాయి. వీటివల్ల ఆలయ పవిత్రతకు ఎలాంటి లోపం రానీయకుండా ఆగమశాస్త్రం ప్రకారం పవిత్రోత్సవాలు నిర్వహిస్తారు. ఇందులో భాగంగా ఉదయం 11 గంటలకు శ్రీ సీతారామ సమేత లక్ష్మణ స్వామివారి ఉత్సవమూర్తులను విమాన ప్రదక్షిణగా యాగశాలకు వేంచేపు చేశారు. అక్కడ స్నపన తిరుమంజనం వేడుకగా జరిగింది. ఇందులో పాలు, పెరుగు, తేనె, చందనం, పసుపు, కొబ్బరినీళ్లతో స్వామి, అమ్మవారి ఉత్సవమూర్తులకు అభిషేకం చేశారు. అనంతరం శాత్తుమొర, ఆస్థానం నిర్వహించారు.

సాయంత్రం 5.30 గంటలకు శ్రీ సీతారామ లక్ష్మణులు బంగారు తిరుచ్చిపై ఆలయ మాడవీధుల్లో విహరించి భక్తులకు దర్శనమిస్తారు. రాత్రి పవిత్ర ప్రతిష్ట, శయనాధివాసం తదితర కార్యక్రమాలు చేపడతారు. తిరుపతికి చెందిన పురుషోత్తం ఆలయ ఉత్సవ మూర్తులకు 4 ముత్యాల కిరీటాలను విరాళంగా ప్రకటించారు. ఈ కార్యక్రమం లో డెప్యూటీ ఈవో నాగరత్న, ఏఈవో రవి ఆలయ అర్చకులు పాల్గొన్నారు.

అమ్మవారి సేవలో హైకోర్టు న్యాయమూర్తి

విశాలాంధ్ర-తిరుపతి కలెక్టరేట్: తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారిని ఆదివారం ఏపీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ రవినాథ్ తిల్హరి కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. వారికి ఆలయం వద్ద డిప్యూటీ ఈఓ హరీంద్రనాథ్, ఏవీఎస్వో రాధాకృష్ణ మూర్తి, ఏఈవో దేవరాజులు, సూపరింటెండెంట్ రమేష్, తిరుపతి జిల్లా న్యాయమూర్తి కోటేశ్వరరావు అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. అమ్మవారి కుంకుమార్చన సేవలో పాల్గొన్న వారికి ఆలయాధికారులు అమ్మవారి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

చెంగాలమ్మను దర్శించుకున్న మంత్రి గుమ్మడి సంధ్యారాణి

విశాలాంధ్ర-సూళ్లూరుపేట: ఆంధ్ర, తమిళ ఆరాధ్య దైవమైన శ్రీ చెంగాలమ్మ పరమేశ్వరి అమ్మవారిని ఆదివారం ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర గిరిజన సంక్షేమ మరియు శ్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రివర్యులు గుమ్మడి సంధ్యారాణి, సూళ్లూరుపేట శాసన సభ్యురాలు డాక్టర్ నెలవల విజయశ్రీ అమ్మవారిని దర్శించుకున్నారు. ఈవో ఆలయ మర్యాదలతో వారికి స్వాగతం పలికి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించే మంత్రినీ, ఎమ్మెల్యేనీ శాలువా పూలమాలలతో ఘనంగా సత్కరించి వేద పండితులచే ఆశీర్వచనం కల్పించారు. ఈ కార్యక్రమంలో బిసి తిరుపతి జిల్లా ప్రధాన కార్యదర్శి చిట్టేటి పెరుమాలు, నెలవల సుబ్రహ్మణ్యం, పార్థసారథి, కేజీ కిషోర్, ఆకుతోట రమేష్, తదితరులు పాల్గొన్నారు.

శిల్పారామంలో అలరించిన నాట్యం ప్రదర్శనలు

విశాలాంధ్ర-తిరుపతి కలెక్టరేట్: తిరుపతి శిల్పారామంలో ఆదివారం సాయంత్రం నిర్వహించిన వారాంతరపు సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా, ప్రముఖ నర్తకులు గురు పెద్ద బాబయ్య శిష్యబృందం అందించిన భరతనాట్యం ప్రదర్శనలు ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. సాయంత్రం 6 గంటల నుండి రాత్రి 8 గంటల వరకు ప్రదర్శించబడ్డాయి. ఈ కార్యక్రమలో మూషిక వాహన, వేదములే శ్రీనివాసం, ముద్దుగారే యశోద, నగుమోము గనలేని, భో శంభో, పుష్పాంజలి, శ్రీరామ నీ నామము, అయిగిరి నందిని, ఒకపరి ఒకపరి, బ్రహ్మం ఒకటే, నారాయణ కౌతవం, నృత్యయతి, మల్లారి, వందీ తదితర పాటలకు నృత్యాంగాలు నాట్య రూపంలో ప్రదర్శించబడ్డాయి. ఈ నృత్య విన్యాసాల్లో కళాకారులు తమ నాట్య నైపుణ్యంతో ప్రేక్షకులను మంత్రముగ్ధుల్ని చేశారు. రేణిగుంట నుంచి విచ్చేసిన ఈ యువ నర్తకులు తమ అద్భుత నృత్య శైలితో ఆహూతులను అలరించారు. ఈ కార్యక్రమలను ఇంచార్జి పరిపాలన అధికారి సూర్యతేజ పర్యవేక్షించి కళాకారులకు జ్ఞాపికలను బహూకరించారు.

అభ్యుదయ ఆర్ట్స్ అకాడమీ వారి నూతన నాటకం

విశాలాంధ్ర-తిరుపతి: "బుద్ధునితో నా ప్రయాణం" 19వ ప్రదర్శన తిరుపతిలో ఆదివారం ఘనంగా జరిగింది. ఈ ప్రదర్శనకు తిరుపతి నగర ప్రముఖులు, వివిధ సంఘాల నాయకులు, ప్రభుత్వ అధికారులు, కళాభిమానులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయ ఆడిటోరియంలో జరిగిన ఈ కార్యక్రమంలో కళాకారుల నటనకు ప్రేక్షకులు మంత్రముగ్ధులయ్యారు. గౌతమ బుద్ధుని జీవితం, బోధనలు, ఆయన ప్రయాణం అద్భుతంగా ప్రదర్శించబడ్డాయి. బుద్ధుని జ్ఞానోదయం, ధర్మ ప్రచారం, అహింస, ప్రేమ, కరుణ వంటి విలువలను నాటకం ద్వారా చక్కగా తెలియజేశారు. ముఖ్యంగా బుద్ధుని జీవితంలోని కీలక ఘట్టాలను హృద్యంగా చిత్రీకరించిన తీరు ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకుంది. నాటక ముగింపు అనంతరం కళాకారులను అభినందించి, వారికి చిరు సన్మానం చేశారు. స్థానిక ప్రముఖులు మాట్లాడుతూ, బుద్ధుని బోధనలు ప్రజల్లోకి సులభంగా తీసుకెళ్లేందుకు ఈ నాటకం ఎంతగానో ఉపయోగపడుతుందని, అభ్యుదయ ఆర్ట్స్ అకాడమీ కృషిని ప్రశంసించారు. బుద్ధుని బోధనలు ప్రస్తుత సమాజానికి ఎంతో అవసరమని, శాంతి, సామరస్యాలను ప్రోత్సహించే ఈ నాటక ప్రదర్శనలు మరింత వ్యాప్తి చెందాలని వారు ఆకాంక్షించారు. కార్యక్రమ నిర్వాహకులు ప్రేక్షకులకు ధన్యవాదాలు తెలిపారు.

చేకూరి జనార్దన్ చౌదరికి ఘన సన్మానం

విశాలాంధ్ర-రామచంద్రాపురం: మండల పిఏసిఎస్ నూతన చైర్మన్ గా నియమితులైన చేకూరి జనార్దన్ చౌదరికి పివిపురం మండల టిడిపి నాయకులు ఘన సన్మానం చేశారు. ఆదివారం కమ్మ కండ్రిగ గ్రామంలో స్వగృహం నందు చేకూరి జనార్దన్ చౌదరిని దుశ్శాలువతో ఘనంగా సన్మానించి పుష్పగుచ్చాలు అందజేసి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా పిఏసిఎస్ చైర్మన్ చేకూరి జనార్దన్ చౌదరి మాట్లాడుతూ సింగల్ విండో ద్వారా రైతులకు విరివిగా పంట రుణాలు మంజూరు చేసి రైతుల వ్యవసాయ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో నరసింహారెడ్డి, రాజేష్, కుప్పా త్యాగరాజులు, దిలీప్ రాయల్, మల్లిరెడ్డి, భూపతి రెడ్డి, ప్రతాప్ రాయల్, నాగూర్ రెడ్డి, టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

దేశాన్ని మార్చే శక్తి యువతకు ఉంది

యువత పారిశ్రామికవేత్తలుగా ఎదగాలి..

తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి

విశాలాంధ్ర-తిరుపతి: యువత రాజకీయాల్లోకి రావడానికి ఆసక్తి చూపడం సుభ పరిణామమని దేశాన్ని ఆర్థికంగా, సామాజికంగా అభివృద్ధి చేసే శక్తి యువతకు ఉందని తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి అన్నారు. తిరుపతిలోని ఆశ కన్వెన్షన్ సెంటర్ నందు ఆదివారం - కన్సిల్వే 2.0 బిజినెస్ ఆర్గనైజేషన్ మీట్ ఘనంగా జరిగింది. ఇందులో 1000 కి పైగా బిజినెస్ సంస్థల ప్రతినిధులు పాల్గొని వారి వారి బిజినెస్ ప్రమోషన్లను ఇతర బిజినెస్ కంపెనీలతో పంచుకున్నారు. ఈ కార్యక్రమానికి తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. నిర్వాహకులు తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డిని ఘనంగా ఆహ్వానించి సత్కరించారు. ఈ సందర్భంగా తుడా చైర్మన్ మాట్లాడుతూ వెయ్యికి పైగా బిజినెస్ సంస్థలను ఒకచోట చేర్చి వారి బిజినెస్ ఐడియాలజీలను ఇతర కంపెనీలతో పంచుకునే విధంగా చేసిన బి ఎన్ ఐ సంస్థకు అభినందనలు తెలియజేశారు. నేటి సమాజంలో యువకులు ఉద్యోగాలు కోసం చూడకుండా చిన్న పెద్ద అని తేడా లేకుండా వ్యాపార సంస్థలను ప్రారంభించడం అభినందనీయమన్నారు. అదే ఉత్సాహంతో యువకులు రాజకీయాల్లో రాణిస్తున్నారని పేర్కొన్నారు. వ్యాపారాలు ప్రారంభించి సంపాదనే ధ్యేయంగా కాకుండా సమాజ సేవ కోసం పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బి ఎన్ ఐ చైర్మన్ మనీ సందీప్, వైస్ చైర్మన్ దుర్గాప్రసాద్, మేనేజింగ్ డైరెక్టర్లు వంశీ, స్వాతి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లు సంతోష్, సాయి కిరణ్ పాల్గొన్నారు.

విశాలాంధ్ర విలేకరులు కావలెను

విశాలాంధ్ర తిరుపతి, చిత్తూరు జిల్లాలో దిగువ పేర్కొన్న మండలాలలో పనిచేయుటకు విలేకరులు కావలెను.
ఇంటర్మీడియట్ చదివి, తెలుగు భాషా పరిజ్ఞానం కలిగిన వ్యక్తులు అర్హులు.

పనిచేయవలసిన మండలాలు :

తిరుపతి, వడమాలపేట, నగరి, నారాయణవనం, నాగలాపురం, వరదయ్యపాలెం, వాకాడు, చిట్టమూరు, పెళ్ళకూరు, డక్కిలి, వెంకటగిరి రూరల్, ఎర్రవారిపాలెం, ఐరాల, తవణంపల్లి, యాదమరి, శాంతిపురం, గుడిపల్లి.

వివరాలకు: 9490952134